సూర్య దినపత్రిక

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 17 అక్టోబర్ 2023 : పేజీలు 14

# ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖ రాజధానిని కోరుకోవడం లేదు



ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజలు ఎవరూ కూడా విశాఖ పట్నంను రాజధానిగా కోరుకోవడం లేదని తెలుగు శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బివి రామ్ అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ పై దండయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. నిజంగా సిఎంకు విశాఖపై ప్రేమ ఉంటే విశాఖ నుండి జగన్ మోహన్ రెడ్డి పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో 30 వేల మంది మహిళలు అదృశ్యం అయినప్పటికీ వాటిపై

మిగతా 2లో

స్పందన ఫిర్యాదులను

# నిర్ణీత గడువులో పరిష్కరించాలి



మిగతా 2లో

జిల్లా ఎస్పీ కృష్ణారావు

**రాయచోటి టౌన్,మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం యుద్ధప్రాతి పదికన పరిష్కారం చూపాలని, ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదులు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పీ కృష్ణారావు జిల్లా పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 70 మంది ఫిర్యాదు దారులు తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఇందులో ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు అందాయి. అనంతరం జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి ద్వారా సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలాచూస్తాననిభరోసా ఇచ్చారు.అలాగే స్పందన కార్యక్రమంలో ఎట్టి పరిస్థితుల్లో

# శాశ్వత కలెక్టర్ బంగ్లా నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

- అన్ని సౌకర్యాలతో కూడిన బంగ్లా నిర్మాణానికి సిద్ధం
- కలెక్టర్ బంగ్లా నిర్మాణానికి అన్నిశాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్
- ఎంపీ మిథున్ రెడ్డి
- రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగాఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు శాశ్వత బంగాళా క్యాంప్ ఆఫీసులు ఎంతో అవసరమని, నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో కూడిన బంగ్లా నిర్మాణానికి సిద్ధమని, భావితరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులను చేపట్టామని, త్వరగా పూర్తి





మిగతా 2లో

*అన్నమయ్య జిల్లాకు శాశ్వత కలెక్టర్ బంగ్లా నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని లోక్ సభ స్పీకర్ ప్యానల్ మెంబర్ ,ఎంపీ మిథున్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్ వెనుక వైపున గల స్థలంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ బంగ్లా నిర్మాణానికి లోక్ సభ ఎంపీ మరియు స్పీకర్ ప్యానెల్ మెంబర్ మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టర్ బంగాళా కు సంబంధించిన ప్లాన్ ను జిల్లా కలెక్టర్ గీరిష పీఏస్ ఈ కార్యక్రమం దగ్గర ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డుల ద్వారా ఎంపీ మిథున్ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లకు వివరించారు.*

# మంచి పాలన అందించిన చంద్రబాబు

- అక్రమ కేసులు పెట్టి తమాషా చూస్తున్న జగన్
- కరువు నుంచి రాయలసీమ రైతులను ఆదుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**రాజుపాళెంమేజర్న్యూస్:** గతంలో రాష్ట్రానికి మంచి పరిపాలన అందించిన మాజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో ఇరికించి జగన్ మోహన్ రెడ్డి తమాషా చూస్తున్నారని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు.సోమవారం రాజుపాళెం మండలం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి శ్రీ భీమిలింగేశ్వర స్వామి



మిగతా 2లో

# భవానీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీ మాత



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్:** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీ వాసవీ మాతఆలయం(అమ్మవారిశాల)లో నిర్వహి స్తున్న దసరాఉత్సవాలలో భాగంగా సోమ వారం 2వ రోజు అమ్మవారికి భవానీ దేవి అలంకారంనిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొనితీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

# పేద ప్రజలకు గొప్ప వరం లాంటిది...



మిగతా 2లో

- ఇంటి ముందుకే వైద్యం అందిస్తున్న ప్రభుత్వం
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి
- మండల ప్రత్యేక అధికారి ,జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారిజిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిఓ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలి" కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదన్నారు.

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆలోచలతోనే "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరు

# స్పందన ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను అదేశించారు. వచ్చిన పిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రదాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు.

## శాశ్వత కలెక్టర్ బంగ్లా నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి



చేసేం దుకు అధికారులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. శాసన సభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ మరియు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటిలో జిల్లా కలెక్టర్ కు శాశ్వత బంగాళా నిర్మాణానికి అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాశ్వత బంగాళా నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఎంతో చొరవ తీసుకున్నారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని అభినందించారు. మ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గిరీష చొరవతో కలెక్టర్కుశాశ్వత బంగాళా నిర్మాణం జరుగుతోందని, నిర్మాణాలను త్వరగాపూర్తిచేస్తారనిఆశిస్తున్నాననితెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,డిఆర్ఓసత్యనారాయణ,జిల్లా ఆర్ అండ్ బి అధికారి సహదేవరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కడప జిల్లా వోక్స్ బోర్డ్ డైరెక్టర్గా షేక్ గౌస్ పీరా



**వేముల మేజర్ న్యూస్:** కడప జిల్లా వోక్స్ బోర్డ్ మెంబర్ గ వేముల మండలం వేముల గ్రామం కి చెందిన వైఎస్సార్సీపీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ గౌస్ పీరా ను పార్టీ అధిష్టానం నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డకడప జిల్లా వోక్స్ బోర్డ్ మెంబర్ షేక్ గౌస్ పీరా సోమవారం మాట్లాడుతూ నాపై నమ్మకం తో నాకు ఇంతటి పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అలాగే వైఎస్ కుటుంబ సభ్యులకు ,మండల కన్వీనర్, జెడ్పీటీసీ ,ఎంపీపీ లతో పాటు వేముల మండల నాయకులకు రుణపడి ఉంటానని, అలాగే వోక్స్బోర్డ్ అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన అన్నారు.అంతే కాకుండా ఏళ్ళ వేళల పార్టీ కోసం కష్ట పడి మరోసారి మా నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకొని,అలాగే మా ప్రియతమ నాయకుడు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి నీ మరోమారు అత్యధిక మెజార్టీ తో పార్లమెంట్ సభ్యునిగా చేసుకుంటాం అని అన్నారు, ముస్లిం మైనార్టీ ల అభివృద్ధి అభ్యున్నతి ఒక్క వైఎస్ కుటుంబం తోనే సాధ్యం అని అన్నారు.

## బ్రాహ్మణీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన చాముండేశ్వరి దేవి



ప్రొద్దుటూరు మేజర్న్యూస్: ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో వున్న సత్య నారాయణ స్వామి దేవాలయం సముదాయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్ర మహోత్సవంలో భాగంగా సోమవారం చాముండేశ్వరి దేవి అమ్మవారికి బ్రాహ్మణీ దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖ రాజధానిని కోరుకోవడం లేదు

చర్యలు లేవన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదు ముందు రాయలసీమ అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వం పోలీసులను వైకాపా కార్యకర్తలుగా వాడుకొంటున్నదని, ప్రభుత్వంను ప్రశ్నిస్తే అలాంటి వ్యక్తులపై అక్రమ కేసులు, అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. పోలీసులు ప్రజల కోసం పని చేయాలే తప్పా, వైకాపా నాయకుల కోసం కాదన్నారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విషయంలో జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులను వైకాపా ప్రభుత్వం తాకట్టు పెట్టడం జరిగిందన్నారు. సిఎం సొంత నియోజకవర్గంలోనే ప్రజలు జగన్ ను ఛీ కొడుతున్నారని, జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులు ధ్వంసం చేయడం ఖాయమన్నారు. అనంతరం ఏపిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో రాజధానిని అమరావతి నుండి విశాఖకు తరలించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక తప్పిదమన్నారు. సిఎం జగన్ పిచ్చి తుగ్లక్ పని చేస్తున్నట్లు తెలిపారు. పంటి నొప్పికి తుంటి మీద తన్నినట్లుంది వైకాపా ప్రభుత్వం వైఖరి అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకొంటున్నది ఒకటి, వైకాపా ప్రభుత్వం చేస్తున్నదని మర్కోటి అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ప్రత్యేక హెూదా, బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, విశాఖ రైల్వే జోన్, విశాఖ మెట్రో రైలు, ఉత్తరాంధ్ర సుజల – స్రవంతి, విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ కోరుకొంటున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మవద్దని, ప్రయివేటు పరం చేయవద్దని వేడుకొంటున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతి నుండి విశాఖకు తరలించ వద్దని 90 శాతం ఉత్తరాంధ్ర ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రాజధాని అమరావతి అందరికి అందుబాటులో ఉందన్నారు. 8 సంవత్సరాలుగా అమరావతి నుండే పరిపాలన కొనసాగుతుందని, దాదాపు 10 వేల కోట్లు ప్రజాధనం ఖర్చు చేసినట్లు తులసిరెడ్డి ఆరోపించారు. రాజధానిని అమరావతిలోనే కొనసాగించాలని, కార్యాలయాలను తరలించవద్దని 2022 మార్చిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించగా స్టే లభించలేదన్నారు. రాజధానిని అమరావతి నుండి విశాఖకు తరలిస్తే రాయలసీమ ప్రజలకు తీరని నష్టం వాటిల్లితుందని, పులివెందుల, కడప జిల్లా ప్రజలు, రాయలసీమ ప్రజలు అమరావతికి పోవాలంటే 8 నుండి 10 గంటలు సమయం పడుతుందన్నారు. అక్కడి నుండి విశాఖకు పోవాలంటే మరో 10 గంటలు సమయం పడుతుందని, ఏ కోణంలో విశ్లేషించిన రాజధాని అమరావతినుండివిశాఖకు మార్చడం వివేకవంతమైన చర్య అనిపించు కోదన్నారు. వ్యక్తిగతంగా ముఖ్యమంత్రికి గాని, వైకాపా పార్టీకి గాని రాష్ట్రానికి గాని ప్రయోజనకరం కాదని, కాబట్టి రాజధాని తరలింపు నిర్ణయాన్ని, జివో 2004, 2015 లను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం శర్మ, ఉత్తన్న, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచి పాలన అందించిన చంద్రబాబు

ఆలయాల్లో వరదరాజుల రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అక్రమ కేసులతో జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడుఆరోగ్యం బాగుండాలని, ఆయన తొందరగా ఈ కేసుల నుంచిబయటికి రావాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.ముందుగా ప్రొద్దుటూరులోని రామేశ్వరంలో ఉన్న ముక్తి రామలింగేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అనంతరం పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వెంట రాగా వరదరాజుల రెడ్డి బైక్ ర్యాలీలో పుణ్యక్షేత్రమైన వెల్లాలకు చేరుకున్నారు అక్కడే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపంలో భోజన విరామం అనంతరం విలేకరులతో వరద మాట్లాడారు సామాన్య ఖైదీకి సైతం జైల్లో ఉన్నప్పుడు ఏవైనా అనారోగ్యం సమస్యలు ఉత్పన్నమైతే వారిని అక్కడి నుంచి బయటికి తీసుకొచ్చి మెరుగైన చికిత్సలు అందిస్తారన్నారు వారు కోలుకునేంతవరకు ఆ ఆసుపత్రిలోనే ఉంచడం జరుగుతుందన్నారు అలాంటిది ఒక మాజీ ముఖ్యమంత్రి విషయంలో అందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుంద న్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో అతి వేడి వల్ల చంద్రబాబు నాయుడు చర్మం ఇతర అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నాం న్నారు ఆయనకు మెరుగైన చికిత్స కోసం జైలు నుంచి బయటకు తీసుకువచ్చి మంచి వైద్య సదుపాయాలు అందించాల్సింది పోయి వైకాపా ప్రభుత్వం తమాషా చూస్తున్నారు అన్నారు. ఈ అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యం లా చంద్రబాబు నాయుడు బయటకు వస్తారన్నారు. ఇదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గతంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని సిబిసిఐడి అధికారులు అతనిపై కేసులు నమోదు చేసి 16 నెలలు జైల్లో పెట్టారని గుర్తు చేశారు .సాగు చేసిన పంటలకు వర్షాలు లేక రైతులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు రాయలసీమలోవర్షాలులేకకరువు ఛాయలు అలుము కుంటున్నాయి అన్నారు సాగైనా మినుము పత్తి పెసర కంది జొన్న పంటలు ఎండు దశకు చేరుకున్నాయన్నారుఈపరిస్థితుల్లో కరువు మండలా లను ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకో వాలి అన్నారు ఒకవైపు వ్యవసా యానికి కరెంటు కోతలుస కాలంలోసాగునీరుఅందక రైతులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు అంతేకా కుండా రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్లను రాష్ట్ర ప్రభు త్వం అందించలేదన్నారుగతంలో అందించిన సహా యాన్ని చెప్పుకుంటూచేతులు దులుపుకోవడం తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వంరైతులకుప్రయోజనం చేకూ ర్చింది ఏమిటని వరదరాజుల రెడ్డి ప్రశ్నించారుఈ బైక్ ర్యాలీలో మాజీ జెడ్పిటిసిసభ్యుడు తోట మహే శ్వర్ రెడ్డి ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ చైర్మన్ఆసం రఘురామిరెడ్డి లక్ష్మీ నారాయణ రెడ్డి వెల్లాల దేవస్థానం మాజీచైర్మన్లు వెంకటరామిరెడ్డి,రామ సుబ్బారెడ్డి సుబ్బి రెడ్డిమాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సాయినాథ్ శర్మకు ఘన స్వాగతం..

**కమలాపురం మేజర్న్యూస్ :** కమలాపురం నియోజక వర్గం చింతకొమ్మదిన్నె మండలం కమ్మవారిపల్లె గ్రామపంచాయతీ రంగరాజపురంలో కమలాపురం నియోజక వర్గ ప్రజానేత తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు గ్రామ ప్రజలు ఆదివారం రాత్రి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో రామచంద్ర కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా గ్రామానికి సాయినాథ్ శర్మ ను ఆహ్వానించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మూడు గంటల పాటు సాయినాథ్ శర్మ రాక కోసమై గ్రామ మెయిన్ రోడ్డు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గ్రామస్తులు భారీ సంఖ్యలో వేచి ఉండి సాయినాథ శర్మ పై వారికున్న అభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నారు. గ్రామ మెయిన్ రోడ్డు నుంచి బాణాసంచ పేల్చుతూ తప్పెట్లు మోగిస్తూ పూలజల్లులు కురిపిస్తూ ఉలలు కేరింతలు డ్యాన్సులు వేస్తూ అత్యంత ఉత్సాహంగా గ్రామంలోకి ఆహ్వానించారు. రామచంద్ర కుమార్తె పుట్టినరోజు కేకు కట్ చేసిన అనంతరం గ్రామంలో ఆయన అభిమానులు ప్రతి ఒక్కరూ సాయినాథ శర్మానం వారి గృహాలకు ఆహ్వానించారు. గ్రామంలో ముఖ్యంగా మహిళలు సాయినాథ్ శర్మ తో కలవడానికి ఫోటోస్ సెల్ఫీ లు తీసుకోవడానికి పోటీ పడ్డారు. ఈ మేరకు సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గ్రామస్థులు చూపిన అభిమానం మరువలేమన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామిరెడ్డి నారాయణ రెడ్డి శివారెడ్డి రామిరెడ్డి సుబ్బరాయుడు వెంకట సుబ్బయ్య,శివా వెంకట రమణ, మండల సాయినాథ్ శర్మ అభిమానుల తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..



## పనిచేయని ఏటీఎం.... ఇబ్బందుల్లో ఖాతాదారులు



ఏటీఎం కేంద్రంలో పనిచేయని ఏటీఎంలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏటీఎం గత పది రోజులుగా పనిచేయడం లేదని ఖాతాదారులు వాపోతున్నారు. లక్కిరెడ్డిపల్లి స్టేట్ బ్యాంక్ కుర్నూతల బ్యాంక్ శాఖలకు వేల సంఖ్యలో ఖాతాదారులు ఉన్నారు. నిత్యం లక్షల రూపాయలు ఖాతాలలో జమ అవుతూ ఉంటాయి. చిరు వ్యాపారస్తులు, వ్యాపారస్తులు ఏటీఎంలో డబ్బులు డ్రా చేసుకొని వ్యాపారాలు చేసేవారు. గత పది రోజులుగా రెండు ఏటీఎంలు పనిచేయకపోవడం వలన ఖాతాదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్డు ఏటీఎం మిషన్ లో పెట్టి డ్రా చేస్తే డబ్బులు సక్రమంగా రావడం లేదని మధ్యలో కొన్ని నోట్లు చినిగిపో తున్నాయని ఖాతాదారులు వాపోతున్నారు. దీనికి తోడు ఫోన్ పే సర్వర్ కూడా సక్రమంగా పనిచేయకపోవడం వలన వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై లక్కిరెడ్డిపల్లి స్టేట్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ ను వివరణ కోరగా రెండు ఏటీఎంలు సరిగా పనిచేయడం లేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లానని తొందరలో మరమ్మతులు చేయించి రెండు ఏటీఎంలో సక్రమంగా పనిచేసేలా చూస్తానని తెలిపారు

# టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణం

## అక్రమకేసులకు భయ పడేదిలేదు నల్లారి - వైకాపాకు ప్రజలే బుద్ధి చెప్పేరోజులు దగ్గర పడ్డాయి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు టీడీపీ శ్రేణులపై అక్రమకేసులు నమోదు చేయడం,వారిని తీవ్ర ఇబ్బం దులకు గురిచేయడం దారుణమని తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరునియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం టిడిపి పార్టీ కార్యాలయం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల విధ్వంసం యుద్ధభేరి పేరిట కార్యక్రమంలో అంగళ్ల ఘటనలో వైకాపా అల్లరిమూకలు రాళ్లువేసి తిరిగి టీడీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం తగదని అన్నారు.పీలేరు నియోజకవర్గం ఆరు మండలాల టీడీపీనేతలు 126మందికి న్యాయస్థానం ముందస్తు కండీషన్ బెయిల్ మంజూరు చేయడంతో వారు పీలేరు పోలీస్ కు వచ్చి సంతకాలు చేశారని అన్నారు. అంగళ్ల అల్లర్ల ఘటనలో పాల్గొనక పోయినా కావాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడి, జగన్ కు ఇక ఆర్నెల్లుపోతే అధికారం ఉంటుందో ఊడుతుందో అన్న భయం పట్టుకొందని, అందుకే అక్రమకేసులు పెట్టి ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. మొగుణ్ణికొట్టి మొరపెట్టు కొన్నచందంగా" వైకాపా వాళ్ళు దాడిచేసి తిరిగి టీడీపీ అదినేతలపై కేసులు పెట్టారు.కనీసం ఈకేసులో ఫిర్యాదు దారులుతో సహా ఆయన అనుచరులకు ఎలాంటి గాయాలు కాకున్నా,అధికార బలంతో విచ్చలవిడిగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న వైకాపానాయకులకు ప్రజలే బుద్ధిచెప్పేరోజులు దగ్గర పడ్డాయని అన్నారు.అక్రమ కేసులు,వ్యక్తిగత కక్షలు,కక్షసాధింపు చర్యలతో అధికారం ఉంది అంటూ "పాడిందేపాటరా పాచిపళ్ల రాతరా" అంటూ ఆట మొదలు పెట్టిన వైకాపా ప్రభుత్వానికి తెలుగుదేశంపార్టీ తొందరలోనే ముగింపు పలుకుతుందని హెచ్చరించారు.అక్రమ కేసులకు భయపడేది లేదని, కేసులు, జైలు,బెయిలు రాష్ట్రంలో జగన్మోహన్ ప్రభుత్వంలో అలవాటుగా మారిందని ఇంతకుతప్ప రాష్ట్రంలో ఇంకేమి లేదని దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇలాంటి అసమర్ధత పాలన చూడలేదని,73ఏళ్ల వయస్సులో ఉన్న టీడీపీ అదినేతపై కేసులు నమోదు చేయడం ఇంతకంటే దారుణం మరొకటి లేదని ఆవేదనవ్యక్తం చేశారు.చంద్రబాబు నమ్ముకున్న నీతి,నిజాయితీ ఆయన్ను రక్షణకవచంలా కాపాడుతాయని,రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని,రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి, హిట్లర్ లాంటి నియంతలే పోయారు ఎవ్వరూ శాశ్వతంకాదు మనం ప్రజలకు ఎం చేసాం అనేది శ్యాశ్వతమని అన్నారు.మీరు పెట్టిన సంక్షేమాలు పథకాలపై మీకు మీ ప్రభుత్వానికి నమ్మకముంటే అనవసరంగా అక్రమకేసులు పెట్టి వేధించడం దేనికని హితవు పలికారు.వచ్చేఎన్నికల్లో నియంత పరిపాలనపై ధర్మ పోరాటానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని చంద్రబాబు కు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలనేది లక్ష్యం గా ముందుకు పోవాలని పిలుపు,నిచ్చారు. ఈకార్యక్రమంలో పీలేరు నియోజకవర్గటీడీపీశ్రేణులు నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందరికీ మెరుగైన వైద్యం..





**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :**అందరికీ మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని నిమ్మనపల్లి ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. నిమ్మనపల్లి మండలంలోని రాచవేటివారి పల్లి ఎంపీ యుపి పాఠశాలలో సర్పంచి సుబ్రహ్మణ్యం( మధు), జెడ్పిటీసీ రమణారెడ్డి, ఎంపీడీవో శేషగిరిరావుతో కలసి జగనన్న ఆరోగ్య సురక్షనుప్రారంభించారు.వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాలప్రజలుసుమారు300మందికిపైగావైద్య శిబిరానికి హాజరయ్యారు వారందరికీ ఉచితంగా 15 రకాల వైద్య పరీక్షలు చేసి 175 రకాల మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్య శిబిరానికి హాజరైన గర్భిణీ మహిళలకుఅంగన్వాడీసిబ్బందిశ్రీమంతాలనునిర్వహించారు. తహసీల్దారు మంజుల అధికారులు, సిహెచ్ఓ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**మండల వెలుగు ఏపీఎం శైలజ దేవి..**

వల్లూరు మేజర్ న్యూస్ : బాల్య వివాహాలను నిరోధించేందుకు అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని వల్లూరు మండల ఏపీఎం శైలజ దేవి పిలుపునిచ్చారు, సోమవారం మండల కేంద్రమైన వల్లూరులోని జడ్పీ ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు పొదుపు సంఘాల మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు, ముందుగా పొదుపు సంఘాల వారితో నేను నా కుటుంబంలో ఆడపిల్లలకు 18 ఏళ్లు, మగ పిల్లలకు 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయను బాల్య వివాహాలు ప్రోత్సహించను బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో నా వంతు బాధ్యతను నిర్వర్తిస్తాను అని ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా మండల వెలుగు ఏపీఎం శైలజ దేవి మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలకు బాల్య వివాహాలవల్లజరిగేఇబ్బందులను వివరించడం జరిగిందన్నారు, వాలి వివాహాలను నిరోధించడం కొరకు ప్రమాణం సెర్ప్ సీఈవో లైవ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, అలాగే పొదుపు సంఘాల మహిళలు కూడాపాల్గొనేటట్లుఫోనుకులింకు పంపడం జరిగిందన్నారు, బాల్య వివాహాలు ఎవరైనా నిర్వహిస్తుంటే వారి సమాచారాన్ని తెలియజేయాలన్నారు..



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్** : గ్రామాలలో మైనర్ బాలికలను చదివించకుండా వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి ఎస్సై మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. మండల సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండనంతవరకు వివాహాలు చేయకూడదని చట్టరీత్య నేరమని ఆయన అన్నారు. చాలామంది గ్రామాలలో ఆడపిల్లలను చదివించకుండా చిన్న వయసులోనే వారికి వివాహాలు చేసి వారి ప్రాణానికి ముప్పు తెస్తున్నారని ఆయన అన్నారు. బాల్యవివాహాల వల్ల శారీరక వికలత్వం మానసిక ఎదుగుదల లేని పిల్లలు జన్మిస్తారని ఆయన అన్నారు. అనంతరం సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కౌమార దశ పిల్లలు చదువు కోవడానికి ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చదివించాలన్నారు. బాల్య వివాహాలపై గ్రామాలలో మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఏపిఎం నిరంజన్ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల ఎలాంటి వివక్షత చూపించకుండా మగ పిల్లలతో సరి సమా నంగా ఆడపిల్లలను చదివించాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు చంద్రమోహన్ రెడ్డి రెడ్డి బాబు రాజన్న బాల గురవయ్య శ్రీనివాసులు వివో ఏలు అంగన్వాడి కార్యకర్తలు సమైక్య సభ్యులు పాల్గొన్నారు





**వేముల మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరం అని వేముల మండలం సచివాలయం మహిళ పోలీస్ సిబ్బంది అన్నారు.వేముల మండలం లోని స్థానిక మబ్బుచింతలపల్లి గ్రామం లో సోమవారం బాల్య వివాహాల మీద అవగాహన కార్యక్రమం ను మహిళ పోలీస్ సిబ్బంది చేపట్టారు.ఈ సందర్భంగా వారు గ్రామం లోని మహిళలకు అవగాహన కల్పిస్తూ వారితో మాట్లాడుతూ బాల్య వివాహాల వలన మాతృ శిశు మరణాలు జరుగుతాయని తక్కువ బరువుతో పుట్టే పిల్లలు అవిటి పిల్లలు గా పుడతారని జీవితం సాఫీగా సాగదని తెలియజేసారు,బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అనారోగ్యానికి కారణం అవుతాయన్నారు, బాల్య వివాహాలు చేస్తే వచ్చే పరిణామాలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఎక్కడ అయిన బాల్య వివాహాలు జరిగితే సమాచారం అందించాలి అని ,స్థానికం గ ఉన్న సచివాలయం సిబ్బంది ,అంగన్వాడి సిబ్బంది కి తెలపాలి అని అన్నారు. అదేవిధంగా పిల్లలకు టోల్ ఫ్రీ నెంబర్స్ 109 8,112,181,100 వాటి ప్రాముఖ్యత గురించి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ సిబ్బంది అనంతనాగలక్ష్మి, కళ్యాణి,చంద్ర కళ,కలిన,వసంత లక్ష్మి,అపర్ణ, రాజేశ్వరి,పోలీస్ సిబ్బంది రఘు పాల్గొన్నారు.



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం ఏపీఎం హరినాథ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు విద్యార్థి దశలో బాల్య వివాహాలు చేయడం నేరమని తెలిపారు. అలా చేసిన వారు బాల్య వివాహాల నిషేధిత చట్టం 2006 ప్రకారం జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. రహస్యంగా జరిగిన పలు వివాహాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామన్నారు. బాల్య వివాహాలు చేస్తే ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు వర్తించవని తెలిపారు.ఈ విషయంపై తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతీ గ్రామంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను బలోపేతం చేసి వీటిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.సర్పంచ్‌లు,గ్రామ కార్య దర్శులు, అంగన్‌వాడీ టీచర్లు,స్థానిక వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు ఇందుకు సహకరించాలని కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రహమత్ బి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల, కో ఆప్షన్ మెంబర్ మేరీయమ్మ,సీసీలు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని ఒకటో వార్డు కాపు వీధిలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ యువ నాయకులు రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు బాబుతో నేను కార్యక్రమం పై ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనవసరంగా బురద జల్లి దానిని అవినీతి మరక గా ప్రచారం చేయడమే దీనికి నిదర్శనం అన్నారు ప్రజా సమస్యలపై ప్రజల తరఫున ప్రశ్నించే వారిని ఇలా అక్రమంగా అరెస్టులు చేయడం ద్వారా స్వేచ్ఛ స్వాతంత్రాలపై సాధారణ ప్రజానీకానికి సందేహాలు వ్యక్తం కావడం ప్రమాదకరమన్నారు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం స్వస్తి చెప్పి ప్రజా సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఆలయ బోర్డు మాజీ నెంబర్ సీతా వెంకటసుబ్బయ్య మాజీ సర్పంచ్ నౌజియా ఎస్ఎం భాషా మండల తెలుగు యువత అధ్యక్షుడు సీత బాలాజీ వార్డు మెంబర్ రవి భాష కరిముల్లా మొగల్ చిన్న కృష్ణ సిద్దయ్య సోయా తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

## ఎస్సై కొండారెడ్డి

**రామాపురం మేజర్ న్యూస్** : ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని రామాపురం ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు ఆయన సోమవారం మండలంలోని బండపల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు రామాపురం మండలం ఎక్కువ భాగం జాతీయ రహదారులు ఉండడంతో అధిక సంఖ్యలో వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుందని ద్విచక్ర వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన ద్విచక్ర వాహనదాలను కోరారు. ప్రమాదాలు జరిగిన ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా తన విలువైన ప్రాణాలు ఎంతోమంది కోల్పోయారని అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ఆయన కోరారు అంతేకాకుండా వాహనదారులు మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని వాహనానికి సంబంధించిన ఆర్ సి లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని వాహనదారులను కోరారు ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ప్రతి ఒక్కరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన హెచ్చరించారు.



# జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

**- ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్**



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సమీరా

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ వినియోగించుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ తహసిల్దార్ రమాకుమారి ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోపిరెడ్డి బాబు లు పేర్కొన్నారు . సోమవారం మండలంలోని గుడిపాడు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందు తాసిల్దార్ రమాకుమారి ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోపిరెడ్డి బాబు లు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఒక రూపాయి ఖర్చు లేకుండా పేదలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందని ఆయన వివరించారు. ఏడు రకాల జబ్బులకు గ్రామాల్లోనే వైద్యం అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుడిపాడు సచివాలయ పరిధిలో 300 మందికి టోకెన్లు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అందులో 310మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఓపిఆర్డి శివప్రసాద్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై, బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధ నేరమని, మగవారికి 21 ,ఆడవారికి 18 సంవత్సరాలు దాటిన తర్వాత వివాహాలు చేయాలని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఐసిడిఎస్ గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం స్టాలును అధికారులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భ వతులకు, బాలింతలకు ,పసిపిల్లలకు, అంగన్వాడి సెంటర్ నందు ప్రతిరోజు మంచి పోషణ గల ఆహారపదార్థాల ను అందిస్తుందని వీటిని సద్వినియం చేసుకోవాలని వారు తెలిపారు. స్థానిక ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సమీరా , డాక్టర్ వికసిత, ప్రత్యేకంగా హాజరైన డాక్టర్ మమతా ప్రియా,డాక్టర్ రామాంజనేయులు, ఐసీడీసీ సుపర్వేజర్ సౌజన్య , సచివాలయ మహిళా పోలీస్ శ్రీ రూప, సచివాలయ సిబ్బందిహాజరయ్యారు.సచివాలయసిహెచ్ఒ హరిప్రియ, సచివాలయ ఏఎన్ఎం నాగలక్ష్మిలు కలిసి ఇంటింటికి వెళ్లి బీపీ, షుగర్ తదితర వ్యాధులను పరీక్షించారు. వైసిపి నాయకులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి,తుమ్మలవెంకటరెడ్డి(చిన్నా)వెన్నుపూస సాంబ శివరెడ్డి,వరికూటి రమణారెడ్డి పంచాయతీ కార్యదర్శి ఓబులేసు,వీఆర్వో,వైద్యసిబ్బంది,వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



స్టాల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. చేతులు శుభ్రం చేసుకునే దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పెట్రోల్ బంకు వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చేతులు శుభ్రం చేసుకునే విధానంపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం తినే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని చుట్టుపక్కల పరిసరాలు కూడా ఉంచుకోవాలన్నారు. ఇంటి ముందు నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత స్నానం చేయాలన్నారు. పరిశుభ్రత పాటిస్తేరోగాలుదూరంఅవుతాయిఅన్నారుసూపర్వైజర్లుహైమావతి తులసమ్మ అంగన్వాడి వర్కర్లు సుకుమారి, రేష్మ, షబానా పిల్లలు పాల్గొన్నారు

# హైలెవల్ వంతెన పూర్తి చేయాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పాపాఘ్ని నది మీదుగా వేంపల్లె-అలిరెడ్డిపల్లి హైలెవల్ వంతెనను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి కోరారు. సోమవారం విజయవాడలోని పంచాయతీ రాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారి బాలు నాయక్ ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద వేంపల్లె-అలిరెడ్డిపల్లి మధ్య ఉన్న పాపాఘ్నినదిపై హై లెవల్ వంతెన నిర్మాణానికి 2018 ఏడాదిలో కేంద్రం నిధులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. దాదాపు రూ.32.96 కోట్ల ఖర్చుతో అదే ఏడాది అక్టోబర్ నెలలో పనులు ప్రారంభమైందన్నారు. 2020 ఏడాది ఏప్రిల్ నెలలో అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయాల్సి ఉండగా ..మూడేళ్ల అదనపు సమయం గడిచినప్పటికీ 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. పనులకు సంబంధించిన కాంట్రాక్టు సంస్థ పూర్తి నిర్లక్ష్యం చేసిందని, ఆ సంస్థపై తగు చర్యలు తీసుకోవాలని ఛీఫ్ ఇంజనీర్ అధికారిని కోరామన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గమైన వేంపల్లె పాపాఘ్నినది హైలెవల్ వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగడం సరికాదని, ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఏడాది ఆఖరుకెల్లా హైలెవల్ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

# మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వెలసినటువంటి ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా రెండవ రోజు సాయంకాల సమయాన మీనాక్షి దేవి అలంకారంలో వాసవి దేవి అలంకారంలో భక్తులకు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. వాటిలో భాగంగా ఉదయాస్తవాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ధూపదీప నైవేద్యాల తో అనంతరం వైభవంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు దేవి నామ స్మరణలతో ఆలయ లో తమ భక్తులను చెల్లించుకోవడం జరిగింది. అదేవిధంగా సాయంకాల సమయాన అమ్మ వారు మీనాక్షి దేవి అలంకారంలో శోభాయమానంగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన నాని ఇచ్చారు ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తులకు ఎటువంటి అసౌ కర్యాలు కలగకుండా ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకఏర్పాట్లు నిర్వహించగా అనంతరం అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు

# ఓబులవారిపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్యసమావేశం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లిలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏపీ టూరిజం డైరెక్టర్ మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ,అభివృద్ధి పనులను గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, వైస్ ఎంపీపీలు గౌరీ శంకర్ రాజు, కొమ్మూరు సుమిత్ర,జెడ్పిటిసి లక్ష్మీ నరసయ్య ,ఎంపీడీవో విజయరావు, తహసీల్దార్ పుల్లారెడ్డి, ఏవో మల్లికా, సర్పంచులు ,ఎంపీ టీసీలు ,మండల స్థాయి అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సామాజిక స్పృహ అలవరచుకోవాలి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** విధ్యార్థుల్లో సామాజిక స్పృహ అలవరచుకుని, సాటివారికి సహాయపడే విధంగా అభివృద్ధి చెందాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కసిరెడ్డి సంధ్యరాణి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా జాతీయ సేవ సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆహారాన్ని వృధా చేయరాదని, ఎంతో మంది ఆహారం కోసం అలమటిస్తున్నారని తెలిపారు. ఆహారం కోసం ఇబ్బందులు పడేవారికి చేతనైనంత సహాయం చేయడం అందరి బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్‌లో స్వయం సాగసంఘాలు కీలక పాత్ర పోషించాలి



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** చక్రాయపేట మండలం స్థానిక ఆంజనేయపురం లో బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు మండల వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల ప్రతిజ్ఞ కార్యక్రమం లైవ్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో సెర్ప్ సీఈఓ శ్రీ ఇంతియాజ్ అహమద్ ఐఏఎస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వాక్రా లీడర్స్ హాజరైనారు. ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డిఆర్డిఏ ఆంజనేయులు మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో స్వయం సాగసంఘాలు కీలక పాత్ర పోషించాలని ప్రతి మహిళ కుటుంబంలో అమ్మాయి పట్ల ఎటువంటి వివక్ష చూపించకుండా అమ్మాయిని అబ్బాయిని చదువు మాన్పించకుండా చదివించాలని సూచించారు స్వయం సహాయక సంఘాలలోనూ గ్రామ సమాఖ్యలలోను మండల మహిళా సమాఖ్య సమావేశాలలో విద్యా బాల్యవివాహాలు మరియు రక్తహీనతలపైన తప్పనిసరిగా చర్చించి అవగాహన కల్పించాలని కోరారు.ప్రస్తుతం కుటుంబ వ్యవస్థలో అమ్మాయికి18సంవత్సరాలుఅబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అలా చేసిన తల్లిదండ్రుల పైన మరియు బాల్య వివాహానికి సహకరించిన వారి పైన చట్టం ప్రకారం కఠినచర్యలుతీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోకమ్యూనిటీకోఆర్డినేటర్లునాగేశ్వరరావు సుహాసినిరాజన్నచక్రాయిపేటడ్వాక్రా మహిళలు చిలేకంపల్లె డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సైకిల్ యాత్ర

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకునిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు అనంతపురం నుంచిరాజమండ్రి సెంట్రల్ జైలు వరకు చేపట్టిన సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అన్నారు సోమవారం జమ్మలమడుగు నియోజవర్గం ముద్దనూరు మండలంలో ప్రవేశించిన సందర్భంగా స్వాగతం పలికిన సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకరమని అన్నారు దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ఇలాంటి ప్రభుత్వానికి చరణం లేదని అన్నారు రాష్ట్రకార్యదర్శిరమణారెడ్డి ,క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చదిపిరాళ్ల రమేష్‌రెడ్డి ,తెలుగుదేశం ఎస్సీ సెల్ కార్యవర్గం సభ్యులు, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



సైకిల్ యాత్రకు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి

# దేశభక్తి యువతలో పెంపొందించాలి

- మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ - నేటి దేశాభివృద్ధి యువత చేతుల్లోనే - మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప

- యువతలో దేశ భక్తి నింపడమే నాభూమి నాదేశం ముఖ్య ఉద్దేశం - నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి మణికంఠ



**పులివెందుల మేజర్ న్యూస్ :** భారతావని కోసం ప్రాణాలు అర్పించిన వీరులను సమాజం ఎన్నటికీ మర్చిపోదని, నా భూమి, నా దేశం కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం నేటి యువత లో దేశ భక్తి ని నింపడం కోసమే అని నెహ్రూ యువకేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ పేర్కొన్నారు. మేరా మట్టి%--%మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువకేంద్ర, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ బాలికల కళాశాల నుండి పూలంగళ్ళ వరకు భారీ అమృత్ కలశాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో శ్రీ రాజా కళా నిలయం నృత్య చిన్నారి వసుప్రద భరతమాత వేష ధారణ కన్నుల సందడి చేసింది. విద్యార్థులంతా దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వర ప్రసాద్ మాట్లాడుతూ యువత దేశ భక్తి కలిగి విద్యార్థి దశ నుండే దేశం కోసం శ్రమించేలా ప్రతిఒక్కరు కృషి చేయాల న్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ నేటి దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉంది అని నా భూమి నా దేశం లాంటి కార్యక్రమాలతో దేశం కోసం పోరాడిన అమరులను స్మరించుకునే అవకాశం రావడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దేశ భక్తి స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలు విద్యా ర్థుల తో చేయించడం ఎంతైనా అవసరం ఉంది అన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ పులివెందుల



నియోజకవర్గం లోని గ్రామస్థాయి నుండి మట్టి ని సేకరించి ఎంపీడీఓ లు, మునిసిపల్ కమీషనర్ లు అందించిన అమృత కలశాను ప్రజల్లో దేశభక్తి నింపేందుకు అమృత్ కలశ యాత్ర ప్రజల్లో స్ఫూర్తి ఇస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ భూమి విశిష్టత కలిగింది అని అన్నారు. పుట్టిన నేలను ఎప్పటికి మరవరాదు అని విద్యార్థులకు సూచిం చారు. గ్రామాల్లో సేకరించిన మట్టిని దేశ రాజ ధాని ఢిల్లీకి పంపిస్తున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో నెహ్రూ యువ కేంద్రం సభ్యులు, సేవా సమితి సమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, రాజా,నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గంలోని జమ్మలమడుగు ముద్దనూరు కొండాపురం మండలం చెందిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు సోమ వారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాసులకు కలిసి రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపురం మండలంలోని గండికోట నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు అలాగే ముద్దనూరు మండలంలోని కమ్మవారి పల్లె గ్రామంలో రోడ్డు విస్తరణ లో సగం ఇండ్లు పోతున్నాయని నివాసానికి ఇబ్బందిగా ఉందని ప్రజలు సమస్యలు తీసుకొచ్చారని ఆయన తెలిపారు అధికారులు ఈ సమస్యలన్నిటిని పరిణయంలోకి తీసుకొని పరిష్కరించాలని అన్నారు ప్రభుత్వ మిగిలిన ఉన్న స్థలాలను తీసుకొని పూర్తిగా పరిహారం ప్రజలకు తెలియజేవిధంగా చూడాలని ఆయన కోరారు అలాగే జమ్మలమడుగు మండలంలోని మిగిలి ఉన్న భూములను ప్రజలకు చెల్లించే విధంగా చూడాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రైతులు సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోండి



**తంబళ్లపల్లి,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలంలోని ఎద్దులవారిపల్లి పంచాయతీని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి స్థానిక పశువైద్య కేంద్రంలో అర్హులైన రైతులకు సబ్సిడీ మంజూరు చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ వర్షాధార ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ పిలుపునిచ్చారు. రైతు అవగాహన కార్యక్రమంలో రైతులకు గొర్రెలు, పశు వులు, పెరటి కోళ్లు పెంపకానికి 5 ఎకరాలు గల రైతుకు యూనిట్ 50 వేలు, రెండున్నర ఎకరా రైతుకు 25 వేలు 50% సబ్సిడీతో 54 యూనిట్లు రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. ఎనిమిది యూనిట్లు పాడి ఆవులకు 3.2 లక్షలు, 22 యూనిట్లు గొర్రెలకు 5.25 లక్షలు, 24 యూనిట్లు పెరటి కోళ్ల పెంపకానికి ఆరు లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాభావంతో పంటలు పండే సూచనలు లేవని ఈ సబ్సిడీ రుణాల ద్వారా తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని సూచించారు. అనంతరం సబ్సిడీతో పెరటికోళ్లను రైతులకు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఏడిఈ దీక్షా కుమారి, ఏవో రమణ కుమార్, పశు వైద్యాధికారిణి సృజన శ్రీ, ఏ ఈ ఓ లు సురేష్, సుధాకర్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిరావుకి గుర్రం జాషువా స్మారక జీవన సాఫల్య పురస్కారం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్ కలాం జయ ంతిని పురస్కరించుకొని తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన కార్యక్ర మంలో హైదరాబాదుకు చెందిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.సరోజినీ ఆ సంస్థ సభ్యుల చేతుల మీదుగా మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రజా చైతన్య స్రవంతిల ద్వారా చేస్తున్న సామాజిక సాహితీ సేవలను గుర్తించి డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావుకు "గుర్రం జాషువా స్మారక జీవన సాఫల్య పురస్కారం" అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆకాశవాణిసంచాలకులుఆకులమల్లేశ్వరరావు,ఖాదర్ బాషా,ఈ శ్రీరామ్, కొండా సతీష్,కరులి వెంకటరమణ మొదలైన సామాజిక కార్యకర్తలు,సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజాచైతన్య స్రవంతి సభ్యులు,సాహిత్య అభిమానులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావుకు అభినందనలు అందజేశారు.




## పరిశుభ్రమైన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పరిశుభ్రమైన ఆహారంతో మనం ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, జె. వి. వి. జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి అన్నారు. స్థానిక గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి అఫ్రిది ఆధ్వర్యంలో "ప్రపంచ ఆహార దినోత్సవం "కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి వారు మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో అధికంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. కుర్ కురె లు, బొంగులు, ఫాస్ట్ ఫుడ్స్ వంటివి తింటే అనారోగ్యంపాలవుతారన్నారు. పంట పండించడానికి నెలలు, సంవత్సరాలు పడుతుందని కాబట్టి అన్నం పారేసే ముందు ఒక్కసారి ఆలోచించుకోవాలని విద్యార్థులకు వారు సూచించారు. ఉపాధ్యాయులు మధు మాట్లాడుతూ ఆహారాన్ని వృధా చేయకూడదని సూచించారు. పాఠశాలల వద్ద ఈగలు, దోమలు వాలిన ఆహార పదార్థములను తిన కూడదన్నారు. మహా కవి గురజాడ అప్పారావు అన్నట్లు తిండి కలిగితే కండ కలదోయ్, కండ కలవాడేను మనిషోయ్ అన్న మాటలు అక్షర సత్యాలన్నారు. గ్రంధాలయ పాఠకులుశ్రావణ్,షఫీ,ఆలమూరి వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు రక్షణ కల్పించలేని వైసీపీ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించి వేయాలి

టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం ఎస్.రాజు



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం ఎస్.రాజు అనంతపురం నుంచి మంగళగిరి వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. వాటిలో భాగ ంగాఈ యాత్ర సోమవారం కడప జిల్లా పులి వెందుల కు చేరుకుంది. అనంతరం పులివెం దుల టిడిపి నాయకులు వారికి ఘనస్వాగతం పలికి, పులివెందుల టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు మాట్లాడుతూఎమ్మెల్సీ అనంతబాబుని చంపిన వారికి దళితులంతా చందా వేసుకొని 10 కోట్లు ఇస్తామనిప్రకటిస్తూ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, మంత్రులు ఇలా ఎవరినైనా అన్యాయం చేస్తే వారిని నక్సలైట్లు చంపేవారని నిజమైన నిజాయితీగల నక్సలైట్లు ఉంటే అతని చంపాలనిసంచలన వ్యాఖ్యలు చేశారు. దళితులను ఎవరైతే చంపారో వారినివెనకేసుకొస్తున్నజగన్‌రెడ్డిప్రభుత్వాన్నికూకటి వేళ్ళతో పెగలించి వేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ మండలకన్వీనర్లు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం దే

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన - మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి

**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** వైద్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిదే అని సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి అన్నారు. వాటిలో భాగంగా సింహాద్రిపురం లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం లో ఇద్దరు వైద్యులను నియమించడమే కాకుండా, ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసారని తెలిపారు. అంతేకాకుండా 3256 జబ్బులను వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకం లో చేర్చి పేదలను ఆదుకున్న మహానుభావుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ప్రతి పేదవాడు వైద్య పరీక్షలు చేయించు కుంటున్నారని చెప్పారు. అవస రమైన, మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేసిన రోగులకు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులలో వైద్యసేవలు అందచేస్తారని తెలిపారు. పార్ల



మెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి పేదల ఆరోగ్యం పై ప్రత్యేక ద్రుష్టి పెట్టారని చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా పులివెందులలోని సి.ఎం. క్యాంప్ కార్యాలయం లో అనిల్ కుమార్ రెడ్డి అనే వ్యక్తిని ఏర్పాటు చేసి మోకాలి ఆపరేషన్ మరియు పెద్ద జబ్బులకు సంబంధించి కార్యాలయంలో కలిసిన రోగుల విషయమై సంబందిత వైద్యులతో ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి స్వయంగా మాట్లాడి వైద్యసేవలు అందిస్తున్నారని చైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 500 మంది రోగులు ఇక్కడకు వచ్చి వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ,వైఎస్ఆర్ సీపీ నాయకుడు జి. మల్లికార్జున రెడ్డి, సర్పంచి వి. రామమోహన్, ఎంపీటీసి సభ్యుడు జాఫర్, జగనన్న గృహ సారథుల కన్వీనర్లు ముల్లా బషీర్, మధుసూదన్ రెడ్డి, చెన్న కేశవ రెడ్డి, సురేష్, మహమ్మద్, విజయ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ మహబూబ్ బాష, ఎంపీడీవో కృష్ణ మూర్తి, స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంతృప్తికరమైన వైద్య సేవలు అందించాలి

## ఎమ్మెల్యే రాచమల్లుకు స్వాగతం పలికిన మధుసూదన్ రెడ్డి



**రాజుపాళెం మేజర్‌న్యూస్ :** ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ద్వారా ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలు అందించాలని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైద్య బృందానికి సూచించారు సోమవారం రాజుపాళెం మండలం పర్లపాడు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఎమ్మెల్యే రాచమల్లు పాల్గొని పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఆ గ్రామానికి చెందిన మండల వైసీపీ నాయకుడు కసిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి పరిమళస్వాగతం పలికారు ముందుగా ఎమ్మెల్యే రాచమల్లు ఈ వైద్య శిబిరం ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు ఇందులో పాల్గొన్న వైద్య బృందం కూడా ప్రజల ఆరోగ్య సమస్యలను పూర్తిగా అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన మందులను అందిం చాలన్నారు ఎక్కువగా అనారోగ్య సమస్యలతోబాధపడుతున్నవారిని మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసు పత్రులకు సిఫారసు చేయాలన్నారు ఇక్కడ అందు తున్న వైద్య సేవలపై ఎమ్మెల్యే ప్రజలతో మాట్లా డారు అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అక్కడే ఏర్పాటుచేసిన వైయస్సార్ సంపూర్ణ పోషణస్టాళ్లను సందర్శించిఅక్కడ ఉన్న చిన్నారులతో ముచ్చటిం చారు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవేంద్ర కుమార్ ఎంపీడీవో వెంకటరెడ్డితాహశిల్దార్ఇందిరరాణి వైకాపా మం డల కన్వీనర్ గుద్దేటి రాజారాం రెడ్డి సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి వైద్య బృందం సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి హేమంత్ నజీర్ భాష మంజుల నిఖిలవైకాపా రాష్ట్ర కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డిమండలవైకాపానాయకులు కానాల బలరామిరెడ్డి శివ శంకర్ రెడ్డి గౌతమ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి జగదీశ్వర్‌రెడ్డిజ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు



# ఏపీసీసీ జనరల్ సెక్రటరీగా ఎం.ఎన్.చంద్రశేఖర్ రెడ్డి నియామకం

## – శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోటకు చెందిన ప్రస్తుత రాజంపేట నియోజకవర్గ కన్వీనర్,తంబళ్లపల్లె కాంగ్రెస్ నాయకులు ఎం.ఎన్.చంద్ర శేఖర్ రెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు.ఈ మేరకు ఏపీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు సూచనలతో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ కె.సి.వేణుగోపాల్ నియామక ఉత్తర్వులు జారీచేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని నియోజకవర్గంలో తనదైన ముద్రవేసుకుంటూ ఎళ్లవేళలు పార్టీకి తనవంతు కృషి చేసిన ఎం.ఎన్ చంద్ర శేఖర్ రెడ్డికి తగిన ప్రాధాన్యత కల్పించింది.తన నియామకానికి కృషిచేసిన ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి (సిడబ్ల్యూసి మెంబర్),మీడియా ఇంచార్జ్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం శ్రేయోభిలాషులు, మిత్రులందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానన్నారు.ఇకఅన్నమయ్యజిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు

# కాశినాయన మండల అభివృద్ధి కోసం సమిష్టి కృషి చేద్దాం

## మండల అధ్యక్షుడు నల్లేరు విశ్వనాధ రెడ్డి



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండల అభివృద్ధి కోసం సమిష్టిగా అందరూ కలసి పనిచేయాలని మండల అధ్యక్షుడు విశ్వనాధ రెడ్డి అన్నారు. సోమవారం వరి కుంట్ల గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, ఎంపీడీవో మైథిలి విశ్వనాధ రెడ్డి జడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి మండల అధ్యక్షుడు విశ్వనాధ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నవని , బడుగు, బలహీన వర్గాల , వారికి ఆరోగ్యపరంగా ప్రతి గ్రామ సచివాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అన్నారు. జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి , మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యం తో పాటు సంకల్పంతో 45 సంవత్సరాలు పైబడిన వారికి ఆసరా , చేయూత పథకం ద్వారా ప్రతి ఇంటికి వారి ఖాతాల్లో 18 వేల రూపాయలు, జమ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకున్నారని అన్నారు. వృద్ధులకు కంటి చూపు కోసం అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , తాసిల్దారు మండల అధికారులు వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిపియస్‌ను బలవంతంగా రుద్దితే ఉద్యమం తప్పదు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** జీవితకాలం పాటు ప్రజలకు, ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలకు భద్రత కల్పించేలా, ఇచ్చిన హామీ మేరకు ఓపిఎస్‌ను అమలు చేయాల్సిందేనని,అలా కాకుండా జిపియస్ ను బలవంతంగా రుద్దితే మరో ఉద్యమం తప్పదని ఎస్టియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి,వై.వెంకటసుబ్బయ్యలు డిమాండ్ చేశారు.మైదుకూరు ఎంఆర్సి ఆవరణలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ,ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అనిదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ పాలకులు పెడచెవిన పెట్టడం అన్యాయమన్నారు. పెన్షన్ అనేది భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని అన్నారు.సి.పి.యస్ నురద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం తప్ప,జిపిఎస్ లాంటి ఇతర ఏ ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదన్నారు. 62 ఏళ్ల వయసులో పదవీవిరమణ చెందిన ప్రభుత్వ ఉద్యోగి పెన్షన్ లేకపోతే తన కుటుంబాన్ని ఎలా పోషిస్తాడో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కూలీ పని చేసుకుం దామనుకున్నా ఆవయసులో పని ఇచ్చేవారు కూడా దొరకరన్నారు.కుటుంబాలతో సహా నడిరోడ్డున పడాల్సిన దుస్థితి దాపురి స్తుందన్నారు. సి.పి.యస్ రద్దు అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమే అని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్న ప్పటికీ,ఆ కోవలో రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్,జార్ఖండ్, పంజాబ్,హిమాచల్ ప్రదేశ్ లాంటి హామీ ఇవ్వని రాష్ట్రాలే సిపియస్ ను రద్దుచేసి,ఓపియస్ ను అమలు చేస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నాన్చివేత ధోరణిలో కమిటీలతో కాలయాపన చేసి, చివరకు సాధ్యం కాదని చెప్పి,జిపియస్ ను అమ లు చేస్తామనడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల శాంతియుత ఉద్యమాలపై ఉక్కుపాదం మోపి, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం ప్రజా స్వామ్య విధానంలో సరికాదన్నారు.నెలల తరబడి పెండింగ్ లో ఉన్న జడ్.పి.పి.ఎఫ్,ఎ.పి.జీ.ఎల్.ఐలోన్లు,ఫైనల్ పేమెంట్లు,సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించడంతో పాటు, పెండింగ్ డి.ఎ లు,పి.ఆర్.సి బకాయిలపై సత్వర నిర్ణయం తీసుకుని,సత్వరమే మంజూరు చేయాలన్నారు.దసరాకుడిఎకానుకఅని సాక్షాత్తూ ముఖ్య మంత్రిచెప్పినమాటలు అమలుకు నోచుకోక పోవడం దారుణమన్నారు.ఈ కార్యక్ర మంలో రీజనల్ కన్వీనర్‌బి.కె.సురేష్,సీనియర్ నాయకులు బి. సుబ్బారెడ్డి,జిల్లాఅసోసియేట్‌అధ్యక్షుడుఎన్. శివారెడ్డి,ఆర్థికకార్యదర్శిఇ.ఈశ్వరయ్యలు పాల్గొన్నారు



# భూసా ఉపేంద్ర రెడ్డి మృతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎం ఎర్రబల్లె గ్రామానికి చెందిన భూసా నారాయణరెడ్డి కుమారుడు భూసా ఉపేంద్ర రెడ్డి చాలా రోజుల నుంచి అనారోగ్యంతో ఉన్నారు. సోమవారం తెల్లవారుజామున మంణించడంతోవిషయంతెలుసుకున్నమైదుకూరు శాసనసభ్యులుశెట్టిపల్లి రఘురామిరెడ్డి, మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ఉదయం ఎర్రబల్లె గ్రామానికి వచ్చి ఉపేంద్ర రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్‌ఉపేంద్రరెడ్డిమృతదేహానికిపూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఇరగంరెడ్డిశంకర్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి,టీడీపి నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సుధాకర్ యాదవ్

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** గ్రామాలలో పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టరీత్యా నరస్తులు అవుతారని, సచివాలయ మహిళ పోలీసులు గ్రామస్తులకు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారంపులివెందుల మండలంలోని అచ్చివెల్లి గ్రామంలో బాల్య వివాహాల గురించి అవగాహన ,బాల్య వివాహాలు జరిపించడం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇందులో అచ్చివెళ్లి సచివాలయం పంచాయతీ సెక్రెటరీ ప్రసన్న, ఏఎన్ఎం సరస్వతి మరియు మహిళా పోలీస్ త్రివేణి తదితరులు పాల్గొనడం జరిగింది

# బిజెపిలో నూతన బాధ్యతలు చేపట్టిన వారిని సన్మానించిన మాచునూరు సుబ్బరాయుడు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు. ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా కార్యదర్శరఘు ఇరువురు కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన. బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షురాలు,లక్ష్మీదేవి నూతనంగా. బాధ్యతలు చేపట్టిన.బిజెపియువమోర్చా.కడప జిల్లా అధ్యక్షుడు.బొమ్మనవిజయ్‌కి ఇరువురికి మైదుకూరు బిజెపి ఆఫీసులో బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్‌మాచునూరుసుబ్బరాయుడు ఆధ్వర్యంలోసన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దలు.బిజెపి సీనియర్ నాయకుడు రాజమోహన్ రెడ్డి. బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్. మాచునూరుసుబ్బరాయుడుపవన్ యువర్ మోర్చా నాయకులు బిజెపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

## – దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో మసీదులో ప్రార్థనలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పెద్ద మసీదు నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కుదుటపడాలని,ఆయన ఆయురారోగ్యాలతో రెట్టింపు ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి రావాలని మదనపల్లి పెద్దమసీదులో సోమవారం టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్యా నికి మంచిది కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ తన విధానాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు.అనంతరం టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ, ఉపాధ్య క్షులు ఎస్.ఏ.మస్తాన్ మాట్లాడుతూ ఉమ్మడిఆంధ్రప్రదేశ్,నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు.తన రాజకీయ జీవితంలో ఎటువంటి మచ్చలేని నాయకుడుపై మరక అంటించాలని వైకాపా చూస్తోందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలంతా గమనిస్తున్నారని వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు వారి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ముఖ్యమంత్రిఇప్పటికైనా ఇలాంటి విధానాలు విడనాడి, చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని, లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,మైనారిటీ నాయకులు ఎస్.ఎం.రఫీ,ఎస్.ఏ.మస్తాన్,దాదాపీర్ ఖాన్, బావాజాన్, సికిందర్,తౌఫిక్,శివకృష్ణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అండగా ఉందాం




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త, ప్రజలు అందరు కలిసి తెలుగుదేశం పార్టీజాతీయఅధ్యక్షులునారాచంద్రబాబు నాయుడుకు అండగా ఉందామని, 2024 జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని, మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ చైర్మన్ పుట్ట సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమ వారము మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో బాబుతో నేను , భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ఏ నేరం చేయకపోయినా అరెస్టు చేసి జైలులో పెట్టారని ఆయన అన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో 38 రోజులనుంచినిర్బంధించివైసిపినాయకులు సుఖానందం పొందుతున్నారని ఆయన విమర్శిం చారు. రాము ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి తెలుగుదేశంపార్టీనిఅధికారంలోకి తీసుకు రావా లని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తు గ్యారంటీ తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని సుధాకర్ యాదవ్ తెలిపారు. మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి,తెలుగుదేశం పార్టీనాయకులు శాకంరామ సుబ్బారెడ్డి, బాలరాజు, మైదుకూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి,టిడిపినాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంకుమ అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీచౌడేశ్వరి దేవి

## – భక్తులకు ఉదయం అల్పాహారం పంపిణీ – ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టు వారిపల్లెలో వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజైన సోమవారం అమ్మవారు కుంకుమఅలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్రఆధ్వర్యంలోఆలయ కమిటీ పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావ రణంలో కన్నులపండుగగాకొనసాగు తున్నాయి. అమ్మవారికి పంచామృతా భిషేకం,అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,మహా మంగళ హారతులు తీర్థ ప్రసాద వినియోగం కొనసాగాయి.పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ పదిరోజులు పాటు ఆలయంలో జరిగే శరన్నవరాత్రి మహెూత్సవ వేడుకల్లో పురప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.అదేవిధంగా 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు.మంగళవారం వెండి కవచంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారిరామిశెట్టిలోకేష్,గౌరవ అధ్యక్షులు మోడెం వెంకట్రమణ,గౌరవ ఉపాధ్య క్షులు మోడెంసిద్ధప్ప,కె.వి.నాగరాజు,టి.లక్ష్మీ నారాయణ, లక్ష్మీ ప్రింటర్స్ వెంకట్రమణ, పెదబాబు,నార్నవరం వెంకటేష్,ఉప్పుశ్రీనివాసులు,పురాణం చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు,మాజీ కోశాధికారి కమలామ్రి కృష్ణ,పవన్,కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు,కౌన్సిలర్ రామిశెట్టి శివయ్యతోపాటు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో ఘనంగా ప్రారంభమైన ఎంబీఏ,ఎంసీఏ తరగతులు

## – హాజరైన ఆర్‌ఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎం.సి.ఏ ,ఎం.బి.ఏ మొదటి సంవత్సరము తరగతులను సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మొదటి సంవత్సరం విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులను మరియు తమపై ఉన్న నమ్మకంతో తమ పిల్లలను ఇక్కడ చేర్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందిం చుకోవాల న్నారు. తమకళాశాలలో నాణ్య మైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. కళాశాలలోని విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్షిప్ లను అందజేస్తున్నామని, విద్యార్థులు పరిశోధనరంగంలోరాణించాలని ఆయన అన్నారు. ఏం.సి.ఏవిద్యార్థులుఆర్టిఫిష యల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్,బ్లాక్ చైన్ మెషిన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాల న్నారు. విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలని, పరిశోధనలపై దృష్టి సాధించాలన్నారు.మా కళాశాలకు ఎన్.బి.ఎ నాక్ ఏం అక్రిడిటేషన్లుఉన్నాయన్నారు.విద్యా ర్థులు కళాశాలలో గల ల్యాబ్,లైబ్రరీ,ఇన్నోవేషన్ సెల్,మొదలైన వాటినిసకాలంలోవాడుకోవాలనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధి పతులు డాక్టర్ గీత దేవి,డాక్టర్‌నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష మెగా క్యాంప్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మురారిచింతల గ్రామంలోని హైస్కూల్ ఆవరణం లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం5:00 వరకు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆ గ్రామంలో డాక్టర్లు, ఆశా వర్కర్లు కలిసి 15 రోజులు ముందు ఆ గ్రామంలో ఇంటి ఒటికి వెళ్లి ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు, లాంటివి ఎన్నో పరీక్షలు నిర్వహించామన్నారు. వారి దగ్గర ట్రీట్మెంట్ కానివి వారికి టోకన్స్ ఇచ్చామన్నారు.సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో టోకన్స్ ఇచ్చిన వారికి స్పెషల్ డాక్టర్ల వారిచే పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ డాక్టర్లచే కానివి వేరే హాస్పటల్ కు రెఫర్ చేసి వారిని చికిత్స కోసం హాస్పిటల్కు పంపించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంపీపీ అలవలపాడు రమాదేవి, జడ్పిటిసి వై పుష్పావతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, లింగాల మండల అధికారులు, మండల నాయకులు, డాక్టర్‌పిసుభాషిని,స్పెషల్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది, సర్పంచ్, ఎంపీటీసీ, వీఆర్వోలు, పంచాయతీ కార్య దర్శులు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ఆర్ బి కే సిబ్బంది, వాలంటరీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అందరికీ ఆహారాన్ని అందించడం సామాజిక బాధ్యత



**పులివెందుల మేజర్ న్యూస్ :** ఆహార వృధాను అరికట్టి అందరి కడుపులు నింపడం అందరి సామాజిక బాధ్యతగా గుర్తించి అడుగులు వేయాలని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల పేర్కొన్నారు సోమవారం పులివెందులలో ఉన్నటువంటి ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల యందు ప్రపంచ ఆహార దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ వర్ష ఇంటిగ్రేడల్ ఫుడ్ పార్క్ ఆహార నాణ్యత మేనేజర్ సెండిల్ సెల్వం మరియు పులివెందుల లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అమలు ఆరోగ్యరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రపంచ ఆహార దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించే ప్రయత్నాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆహార కల్తీని ఎలా సులువుగా గుర్తించవచ్చు వాటిపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేష్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆదివాసీ గిరిజన మహిళలకు సబ్సిడి ఋణాలు మంజూరు చేయాలని వినతి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా షెడ్యూల్డ్ తెగల కులాల మహిళల ఆర్థికాభివృద్ధికి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ సమ్మాన్ యోజన, ఎన్ ఎస్ టీ యఫ్ డి సీ, ఆదివాసి మహిళ శశకిరన్ యోజన మొదలైనటువంటి పథకాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరుతూ కడప జిల్లా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కి బిజెపి నాయకులు మేకల ఆంజనేయులు ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రక్క దారి మళ్లించి ఎస్టీ కులాల వారిని ఆర్థికంగా దెబ్బతీశారనికనీసం కేంద్ర ప్రభుత్వం అందించే ఋణాలు అయిన సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీ కార్పొరేషన్ ఏ ఈ డి సానుకూలంగాస్పందించి తప్పకుండా ఋణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా నాయకురాల్లు నాగస్వరం గోవిందమ్మ నాగస్వరం విజయమ్మ పాల్గొన్నారు



గిరిజన మహిళలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని
వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్యం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినజగనన్నఆరోగ్య సురక్ష పథకంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం కమలాపురం మండల పరిధిలోని కోగటం గ్రామంలో మాజీ సర్పంచ్ అరుణ్ రెడ్డి, అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభు త్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వంలో విద్యా వైద్యంకు పెద్దపీట వేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా 12 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బషీర్ నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రార ంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షులు ఉత్తమారెడ్డి, నగరపంచాయతీవైస్‌చైర్మన్‌మారుజోల్ల శ్రీనివా సరెడ్డి, డి.సి.బివైస్ చెర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పి సభ్యులుసుమిత్రారాజశేఖర్‌రెడ్డి,ఉప మండల అధ్యక్షులుకేశవరెడ్డి,పైడేలలక్ష్మీనారాయణరెడ్డి, ఆర్.వి.ఎన్.ఆర్,శ్రీరాంరమణ,నాగేంద్ర యా దవ్ కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డి స్థానిక వైసీ పీనేతలు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు..




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## కలిచెర్ల ఘాట్‌ను సందర్శించిన ప్రముఖ పారిశ్రామికవేత్త... జయ చంద్రారెడ్డి..

– అనారోగ్యానికి గురైన వ్యక్తికి ఆర్థిక సాయం



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** నిస్వార్ధ ప్రజా సేవకుడు, తంబళ్లపల్లి నియోజకవర్గ దివంగత మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి మహాభి నిష్క్రమణ ఘాటును ప్రముఖ పారిశ్రామికవేత్త , మొరుసుకాపు సంఘం నాయకుడు దాసిరిపల్లి జయ చంద్రారెడ్డి,నాయకులతో కలిసి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్ళపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా నిస్వార్థ ప్రజాసేవకు అంకితమై తనను నమ్ముకున్న ప్రజలకు ఆపద్బాంధవుడిగా నిత్యం ప్రజల నీడలా కాపాడుతూ, ప్రజలకు నిస్వార్థసేవలుఅందించిన ఘనత కలిచేర్ల ప్రభాకర్ రెడ్డి కే దక్కిందన్నారు. అనంతరం కలిచెర్ల మహాభి నిష్క్రమణ ఘాటును తన అనుచరులతో కలిసి సందర్శించి పుష్పగుచ్ఛాన్ని మహా సమాధి పై ఉంచి ఆయన ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పాపేపల్లి పంచాయతీలో దళిత వార్డు నందు ప్రముఖ దళిత సీనియర్ నాయకుడు బాలపోగు నరసింహులు అనారోగ్యానికి గురై ఒక కాలుతొలగించిఇంటి వద్దనే ఉండటంతో ఆయన్ను పరామర్శించి ఆయన వైద్య ఖర్చులకు 20 వేల రూపాయలు నగదును అందించి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలోఆయనతోపాటు మార్కిరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, జి.రెడ్డప్ప రెడ్డి, బి.శంకర్ రెడ్డి, మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి, శివరాంరెడ్డి,మునిశంకర్,నరేంద్ర,కోటిరెడ్డి నాగిరెడ్డి,నరసింహులు,గంగాద్రి,శివ,రియాజ్, రామానుజులు, మారప్ప, మార్కిరెడ్డప్ప రెడ్డి,ముస్తఫా, కుమ్మరపల్లి సుధాకర్ రెడ్డి, రాము పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, త్వరగా విడుదల అవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలి నిర్వహించారు. మొదట రామేశ్వరం లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నుంచి రాజుపాలెం మండలం వెళ్ళాల సంజేవరాయ స్వామి దేవస్థానం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంజేవరాయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ లో ఉంచారని ,ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్న కూడా కనీస వసతులు కూడా కల్పించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని, చంద్రబాబు ను ఇబ్బంది పెడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు.


సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## జగనన్న ఆరోగ్య సురక్ష – ప్రజల చెంతకే వైద్యం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం చిన్న రంగాపురం నగరిగుట్ట,బాకరపురం, అర్బన్ హెల్త్ సెంటర్స్ నందు జరిగిన వాటిలో బాకరపురం–281నగరిగుట్ట –375 మంది కి పరీక్షలు చేసి వారికి ఉచిత వైద్య సేవలు అందించి మందులు ఇవ్వటం జరిగినది. ఇందులో వివిధ రకాల జబ్బులకు సంబ ంధించిన డాక్టర్ లు, ఏఎన్ఎం లు ,ఆశ వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది, సచివా లయ సిబ్బంది,వలంటీర్లు , మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్, కమిషనర్‌నరసింహారెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీ ధర్,హాఫీజుల్లాహ్, వార్డ్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస మనోహర్ రెడ్డి మాట్లాడుతూమీకు ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వైద్యం అందించడమే లక్ష్యంగా, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే ప్రభు త్వంగా, ప్రజల చెంతకే ప్రభుత్వ ఆరోగ్య యంత్రా ంగం, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఎన్ ఎం లు నుంచి స్పెషలిస్ట్ డాక్టర్ల వరకు మీ కుటుంబానికి వైద్యం అందించడానికి మీ ప్రతి ఊర్లోనే క్యాంపులను నిర్వహించడం జరుగుతుందనిమున్సిపల్‌ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జె..సి.ఎస్. ఇంచార్జి చంద్రమౌళి, కౌన్సిలర్లు కిషోర్, మహేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ దేవి, మల్లికార్జునరెడ్డి, సిద్దయ్య,దాని యల్,శేషయ్య గౌడ్, కిరణ్,కో ఆప్షన్ చంద్రమౌళి, సంపత్,చలపతి,నాగరాజు,సచివాలయ సిబ్బంది, సంబంధించి డాక్టర్స్, నర్సులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## బదిలీలపై వెళ్తున్న ఉపాధి సిబ్బందికి సన్మానం

**వల్లూరు మేజర్ న్యూస్ :** వల్లూరు మండలంలో పని చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందిలో పలువురు బదిలీ అయ్యారు. వీరికి సోమవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు సిబ్బంది. బదిలీ అయిన వారిలో ఏపిఓ పి. పార్థసారధి, ఈసి అన్నా నాయక్, టిఏలు ఎం. రెడ్డయ్య, ఆచారి, లక్ష్మి కుమారి, శ్రీవాణి, సీఓలు రామలింగారెడ్డి, లక్ష్మీ నారాయణ, అరవింద్ లు, వీరంతా గత 3 సంవత్సరాలుగా వల్లూరు మండలంలో పని చేస్తూ ప్రస్తుతం బదిలీలపై వివిధ మండలాలకు వెళ్తున్న సందర్భంగా పలువురు ఫీల్డ్ అసిస్టెన్స్ లు, మరియు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కమలాపురం సోమశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ జుబేద బేగంల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. బదిలీ అయిన వారి గురించి పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది వారి వారి మనో గతాన్ని వెల్లడించారు. అలాగే బదిలీపై వెల్లినవారిస్థానంలోవచ్చిన ఏపీఓ సుధారాణి,టిఏలురామిరెడ్డి,పెంచలయ్య, సిఓలుసౌజన్య,ఉమ,వాళ్ళనులాంచనప్రయంగాస్వాగతం పలికి ఆహ్వానించారు..



# ఇంత మంచి విశ్వవిద్యాలయం కడపలో ఉంటుందనుకోలేదు

వై వి యు సందర్శన సందర్భంగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వ విద్యాలయం నాణ్యమైన విద్యా పరిశోధనలతో రాణించడం ప్రశంసనీయమని, ఇంత మంచి విద్యాలయం కడపలో ఉంటుందనుకోలేదని ప్రముఖ హాస్య నటుడు , మాజీ మంత్రి బాబు మోహన్ అన్నారు. హైదరాబాద్ నుంచి కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయన వైవీయూ పూర్వ విద్యార్థి పణతల సురేశ్ కలిసి అనంతపురం రోడ్డు మార్గాన వెళ్తూ వైవీయూను సందర్శించారు. విద్యాలయంలోని ఆర్ట్స్ బ్లాక్ , ఫైన్ ఆర్ట్స్, ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ను కలిశారు. విశ్వవిద్యాలయం ఆహ్లాదకర వాతావరణం, జాతీయ ర్యాంకులతో మేటిగా నిలవడం సంతోషాన్నిస్తోందన్నారు. విద్యాల యంలో వనరులు చూస్తే పిల్లలు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయని గమనిం చానన్నారు. ఉన్నత విద్య చదవాలనుకునే విద్యార్థులకు వైవియులో చేరమని సూచన చేస్తానన్నారు. రాజకీయపరంగా, సినిమాలపరంగా ప్రజలు అభిమానులు నన్ను ఎంత ప్రోత్సహించారని ప్రస్తుతం కూడా అనంతపురం కి సినిమా షూటింగ్ పనిమీద వెళుతున్నానని తెలిపారు. విశ్వవిద్యాల యానికి తొలిసారిగా వచ్చినసందర్భంగా బాబు మోహన్ ను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, ప్రధానాచార్యులు రఘునాథ రెడ్డి, ఆచార్య నాగరాజు,



పలు విభాగాల డీన్ లు శాలువాతో ఘనంగా సత్కరించి చిత్తరువును బహుకరించారు. బాబు మోహన్ విశ్వవిద్యాలనికి రావడంతో ఆయనతో ఫోటోలు దిగడానికి విద్యార్థులు, బోధ నేతల సిబ్బంది, అధ్యాపకులు పలువురు ఆసక్తి చూపారు. విద్యార్థులు గీచిన చిత్తర్వులు సమాజ ప్రతిబింబాలని, మంచి కళాత్మకత ఉందంటూ డా. కోటా మృత్యుంజయరావు ను, ఇసుకతో వేమన చిత్రాన్ని గీసిన ఫ్యాకల్టీ ఈరన్న ను ప్రశంసించారు.

# సిబిఐటి కళాశాలలో ఇన్నోవేషన్ డే

– ఘనంగా డా. అబ్దుల్ కలాం జయంతి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజక వర్గం లోని చాపాడు మండలం సిబిఐటి కళాశాలలో ఇన్నోవేషన్ డేప్రొద్దుటూరు చైతన్య భారతి ఇన్స్టి ట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాలలో ఈ నెల 16వ తేదిసోమవారం డా. అబ్దుల్ కలాం గారి జయంతిని పురస్కరించుకొని ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్‌కౌన్సిల్ (ఐఐసి ) కింద ఇన్నోవేషన్ డే జరుపుకోవడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రొద్దుటూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ సివిల్ విభాగ హెచ్‌ఓడి గారైన మైదుకూరు గవర్న మెంట్ పాలిటెక్నిక్ ఓ యస్ డి ప్రిన్సిపాల్ గారైన పి. గురు మూర్తి రెడ్డివిచ్చేసారు. ఇన్నోవేషన్ డే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీని వాసుల రెడ్డి, అతిధి గురు మూర్తి రెడ్డి విద్యా ర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సమయ పాలన పాటిం చాలని, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలను చేయాలనే విద్యార్థులకు అవకా శాలు చాలా ఎక్కువగాఉన్నా యన్నారు. గణితం లో విద్యార్థులు మంచి పట్టు సాధించాలన్నారు. ఓవర్ కాన్ఫిడెన్సు పెట్టుకోకుడ దన్నారు. ఏదైనా సాధించా లంటే మనకు సాధ్యం కానిది లేదనే విషయాన్ని గుర్తుపెట్టు కోవాలన్నారు. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు మాన వుడు అంచలం చెలుగాఎలా ఎదుగుతూ వచ్చాడో గుర్తు చేసుకోవా లన్నారు. ఇంజనీరింగ్ లో ప్రతి విభాగం చాల ముఖ్యంఅని మనం చేసే కృషి సాధిం చాలనే తపన పైనే మన విజయం ఆధారపడి ఉంటు ందన్నారు. మనఇతరులకు సహాయం చేయాలి, మీకు అవసరం అయితే ఇతరుల సహాయం పొందడంలో తప్పులేదని సూచించారు. తమ కళాశాల విద్యార్థులకు ఐ ఐ సి సందర్భంగా ఎన్నో అమూల్యమైనవిషయాలు అందివ్వడం పట్ల కలశాల చైర్మన్ డా. వి. జయ చంద్రా రెడ్డి , ప్రిన్సిపాల్ డా. జి.శ్రీనివాసుల రెడ్డి తమ సంతృప్తిని వ్యక్తం చేసారు.

# హంద్రీ-నీవా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

– సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి హరికృష్ణ డిమాండ్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** హంద్రీ – నీవా ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికపైన పూర్తి చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎన్ఐఏ,ఉపా చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ ప్రశ్నించిన వారిని, మేధావులను పౌర హక్కుల నేతలను ఇష్టారాజ్యంగా అరెస్టులు,దాడులు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.ఏపీలోని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపైన,ప్రతిపక్షాలపైన అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు.పాలక పక్షం ధర్నాలు,ర్యాలీలు చేస్తే చట్టబద్ధం,ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తే చట్ట విరుద్ధంగా భావించడం,యాక్ట్ 30,144 సెక్షన్లు అమలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మదనపల్లికి సాగు,తాగునీరు అందించే హంద్రీ-నీవా ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికపైన పూర్తి చేయాలని డిమాండ్‌చేశారు.అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి వెంకయ్య మాట్లాడుతూ సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ నుంచి పి.రమణా రెడ్డిని బహిష్క రిస్తున్నామన్నారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శిగాఉన్నరమణారెడ్డినిపార్టీ నుంచీ బహిష్కరణ చేయాలనిజిల్లాకమిటీ నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాటూరి వెంకట రత్నం,పార్టీ సీనియర్‌నాయకులుహైదర్ ఖాన్,ఎన్. సురేంద్ర, యోగేష్ యండపల్లి వెంకటరమణలు పాల్గొన్నారు.

# 12వ పిఆర్సి అమలుకు చర్యలు తీసుకోవాలి

–ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షనర్లకు జులై 2023 నుంచి 12వ పిఆర్సీ అమలుచేయడానికి వెంటనే చర్యలు ప్రారంబించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు ఎపిటియఫ్ పోరుమావిళ్ళ జోనల్ కార్యాలయంలో అకేపాటి ఫౌండేషన్ జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవ్వార్డు పొందిన ఉపాధ్యాయులు అబ్దుల్ సత్తార్ ,లక్ష్మిదేవి,గురుప్రసాదు లకు సన్మాన కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ 12వ పిఆర్సీ కమీషనర్ ను నియమించి రెండు నెలలైనా ఇంకా భాధ్యతలు స్వీకరించలేద న్నారు. పిఆర్సీ కమీషన్‌కు అవసరమైన సిబ్బందిని నియమించి ,మెరుగైన ఫిట్ మెంట్ తో జులై 2023 నుంచి వర్తించేలా పిఆర్సీని ప్రకటిం చాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను నాలుగు వాయిదాలలో కాకుండా ఒకేసారి చెల్లించాలన్నారు. పెండింగ్‌లో వున్న డి ఎ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జిపియస్‌ను రాష్టంలోని ఉద్యోగు లందరూ వ్యతిరే కిస్తు న్నారన్నారు. పాతపెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలన్నారు.2023 జులై నుంచి మధ్యం తర బృతిని ప్రకటించాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాష్టకౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, సురేంద్రనాధరెడ్డి, జిల్లాకార్యదర్శులు రామ్ భూపాల్ రెడ్డి,బాలజ్యోజి, సి.కె.శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి, గురయ్య, వారణాశి రవి, పోరు మావిళ్ళ మండల శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు అబ్దుల్ సత్తార్ ,వెంకటరామిరెడ్డి, కలసపాడు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బాలజ్యోజి,ప్రభాకర్ రెడ్డి, కాశి నాయన మండ అధ్యక్షుడు,కార్యదర్శులు వెంకటరామిరెడ్డి,చంద్రశేఖర్ లతో పాటు నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్ర శుభవేళ

– అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించిన రెడ్యం కుటుంబం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** స్వాతి నక్షత్రం శుభవేళ ఆళ్లగడ్డ మండలం, అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లకు శుక్లపక్ష విధియ స్వాతి నక్షత్రం నాడైనా సోమవారం సాయంత్రం తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్‌ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి తెలుగు మహిళ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు రెడ్యం శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ సర్పంచ్ శ్రీమతి రెడ్యం అరుణా దేవి, కుమార్తె కుమారి శృతికారెడ్డిలుదర్శించుకుని ఎగువ, దిగువ అహోబిల క్షేత్రాలను దర్శించి శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి వార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడుఆరోగ్యం కుదుటపడి, సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా కావాలని, తక్షణంబెయిల్‌రావాలని,రాష్ట్రానికితిరిగిముచ్చటగామూడోసారి ముఖ్య మంత్రికావాలనిరెడ్యంకుటుంబంపూజలునిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తెదేపా మండల నేతలు మల్లె ఓబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ కొంగాని రామాంజనేయులు యాదవ్, గంతి రవిశంకర్ పాల్గొన్నారు.

# బద్వేల్ సిద్ధవటం రోడ్డు చికెన్ మార్కెట్ వద్ద తప్పిన ప్రమాదం...



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రోడ్డు మధ్యలో ఉన్న స్ట్రీట్ లైట్ పోలు ఒరిగి విద్యుత్‌తీగలపైపడడంతోతెగినవిద్యుత్‌వైరు...విద్యుత్తుసరఫరా నిలిచిపో వడంతోతప్పినప్రమాదం...రోడ్డుపైవేలాడుతున్నస్ట్రీట్ లైట్ పోలు... సంఘటన స్థలానికి చేరుకొని మున్సిపల్ మరియు విద్యుత్ అధికారులు




# రోడ్డు వెంట వెలుగు నింపిన సర్పంచ్ దార్ల చంద్రశేఖర్

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని కే. బుడుగుంట పల్లి పంచాయతీ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ పాత రైల్వే గేట్ నుంచి కే. బుడుగుంటపల్లి లో ఊరు లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు నూతనంగా 1100 మీటర్ల థర్డ్ కేబుల్ వైర్ లాగి లైట్లు వెలిగింపజేసారు . సోమవారం తాను స్వయంగా ఆయనే పనిచేస్తూ లైట్లు వెలిగించారు. రైల్వే కోడూరు నుంచి గుడికి వచ్చే భక్తులకు, విద్యార్థులకిఎంతోఉపయోగపడుతుందని,చుట్టుప్రక్కల గ్రామాల ప్రజ లందరూ శభాష్ అంటూ సర్పంచ్ చంద్ర శేఖర్ ను కొనియాడుతున్నారు.



# వచ్చే ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం తప్పదు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు.టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా అంగళ్లులో చోటు చేసుకున్న ఘటనల్లో షాజహాన్ బాషాపై అక్రమ కేసులు బనాయించి ఏ-5గా చేర్చిన విషయం విధితమే.సోమవారం ఆయనకు బెయిల్ మంజూరు కావడంతో స్థానిక డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి పత్రాలను తీసుకున్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తన పాలనలో అటు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలతోపాటు,ఇటు సామాన్య ప్రజలను సైతం తీవ్ర ఇబ్బందులు పెడుతున్నార న్నారు. అవినీతి,అక్రమాలను ప్రశ్నించేవారిపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల్లో వైకాపా ప్రభుత్వానికి సానుకూలత ఉంటే పోలీసులను అడ్డుపెట్టుకొని పాలించడం దేనికని ప్రశ్నించారు.వైకాపా అధికా రంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలన్నీ నిర్వీరమ య్యాయని,చట్టాలను చుట్టాలుగా చేసుకొని ఇష్టాన్ని రీతిగా వ్యవహరిస్తున్నారని ఇందుకు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు అరెస్టు నిదర్శనమన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,యువ నాయకులు నారా లోకేష్ కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక,తమ ఉనికిని కాపాడుకోవడానికి ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని వెల్లడించారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజల టిడిపికి అఖండ విజయం కట్టబెడతారని వారి ధీమా వ్యక్తం చేశారు.వారి వెంట టిడిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం



**రామాపురం మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు అన్నారు. మండలం లోని చిట్లూరు సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నాం న్నారు.రాష్ట్రంలో ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను సీఎం వైయస్ జగన్ తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సముస్యలను తెలుసుకోవడంతోపాటు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యతను సీఎం జగన్ తీసుకున్నార న్నారు. అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆయా గృహాలలో ఆరోగ్య సేవలు గురించి ఆరాతీసి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి వారిని మెడికల్ క్యాం పులుకు తీసుకుని వచ్చి వైద్య సేవలు అందించడం జరుగు తోంద న్నారు వైద్య శిబిరాలులో14 రకాల వైద్యసేవలు అందిస్తారని, 105 రకాల మందులను ఉచితంగా అందిస్తార న్నారు. చికిత్సలు,శస్త్ర చికిత్సలు అసరమైనవారిని గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆస్పత్రులలో వైద్యసేవలు అందిస్తారన్నారు.దివంగత ముఖ్య మంత్రి వైఎస్ఆర్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీతో లక్షలాది మంది పునర్జన్మ పొందా రన్నారు.సీఎం జగన్ తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ, ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు విలేజ్ క్లినిక్ లు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ లను తీసుకువచ్చారన్నారు. 108,104 సేవలను మరింత విస్తృతం చేశార న్నారు . నాలుగేళ్ల పాలనా కాలంలోనే 50 వేల ఉద్యోగాలను వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలు చేపట్టడం ఒక రికార్డు అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదరవల్లి వైద్యాధికారి వినోద్ కుమార్ సర్పంచ్ రామంజిల ఉపసర్పంచ్ మురళీమోహన్ రెడ్డి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివశంకర్ మాజీ ఎంపీటీసీ శే హరినాథ్ రెడ్డి వైసీపీ నాయకులు శంకర్ రెడ్డి ఆది రెడ్డి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు రేషన్ బియ్యం సకాలంలో అందించాలి

– బీయుఎస్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజలకు సకాలంలో రేషన్ బియ్యం చేయాలని బహుజన యువసేన ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహిం చారు. పట్టణంలోని గాంధీపురం, కుమారపురం, గాండ్లవంక,బండమీద కమ్మపల్లె ప్రజలకి రేషన్ బియ్యం 10 నెలలుగా సరిగా అందడం లేదని వారికీ వెంటనే బియ్యం అందించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బహుజన యువ సేన అధ్యక్షులు పునీత్ మాట్లాడుతూ కుమారపురం, గాంధీపురం,గాండ్ల వంకలో 10 నెలలలుగా బియ్యం సరిగ్గా అందడం లేదని,స్థానిక ఏరియా లకి,రేషన్ షాప్ 3 కేటాయించారని,ఆ షాప్ జనవరి నెలలో 6ఏ కింద సీజ్ చేసారని,తిరిగి మే నెలలో ఆ షాప్ ఆథ్రైజేషన్ మార్చి వేరే వాళ్ళకి ఇచ్చారన్నారు.షాప్ ఇచ్చిన వాళ్ళకి సంబంధించిన స్టాక్ అందించకుండా సివిల్ సప్లయర్స్ డీటీ కాలయాపన చేస్తూ,ప్రజలని ఇబ్బంది పెడుతున్నార న్నారు.అది కాకపోయినా జులై నెలలలో ప్రస్తుత ఆర్డీఓ ఎక్స్ట్రా స్టాక్ తెపించి గాంధీపురం, కుమారపురం ప్రజలకి ఇవ్వాలని ఆదేశించార న్నారు.అయన ఎక్స్ ట్రా స్టాక్ 350 క్వింటాల్ స్టాక్ తెపించి సమస్య వున్న గాంధీపురం, కుమారపురం, గాండ్ల వంక కి సంబందించిన స్టోర్లకి ఇవ్వకుండా అవసరం లేని స్టోరలకి బియ్యం ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. గాంధీపురం,కుమారపురం ప్రజలపై కులావివక్షత చూపిస్తూ వారికీ బియ్యం రాకుండా చేస్తున్నారని, అవినీతికి పాల్పడుతున్న డీటీని వెంటనే సస్పెండ్ చేసి,ప్రజలకు వెంటనే బియ్యం సరఫరా చేయాలనీ పునీత్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రజలు బహుజన యువ సేన నాయకులు హరీష్, చిరు, నవీన్, గణేష్,సుధాకర్, అది,తేజ,దేవీష్,శశి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు నడుం బిగించాలి

చందు పెయింటింగ్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** యువత స్వయం ఉపాధి వైపు నడుం బిగించాలని, ఆదాయ వన రులను సృష్టించుకోవాలని కమలాపురం కమలా పురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం కమలాపురం పట్టణంలోని మారుజోల్ల కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన చందు ఏజెన్సీస్ ( పెయింట్ షాప్) ను ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెయింట్ షాప్ దుకాణదారుని కిషోర్ రెడ్డిని అభినందించారు. అనంతరంఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యత గల పెయింటింగ్, ప్లంబర్ వస్తువులను అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు . ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వ్యాపారంగంపై కూడా యువత ఆసక్తి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందుగా షాప్ యజమాని ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. పెయింటింగ్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీమండలఅధ్యక్షులుఉత్తమారెడ్డి, నగర పంచా యతీ వైస్ చైర్మన్ మారుజోల్ల శ్రీనివాసరెడ్డి, డి.సి.బివైస్‌చెర్మన్‌సుబ్బారెడ్డి,జెడ్పి సభ్యులు సుమి త్రా రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు కేశవరెడ్డి,వైద్య విభాగం కడప నగరం పార్టీ అధ్యక్షులు పుత్తా సతీష్ రెడ్డి,పైడేల లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్.వి.ఎన్.ఆర్, శ్రీరాం రమణ, నాగేంద్ర యాదవ్,కౌన్సిలర్‌రాజోలినిఖిల్ రెడ్డి, పాల్గొన్నారు..

# దేవి ఖడ్గమాల, నవగ్రహ హెూమాలు

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందల పట్టణ పరిధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్ర మహెూత్సవాల్లో భాగంగా సోమవారం దేవి ఖడ్గమాల నవగ్రహ హెూమాలు వేద పండితులచే హెూమాలు నిర్వహిం చారు.వాటిలో భాగంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ అధ్యక్షతన ఉభయదారులచే దేవి ఖడ్గమాల హెూమం నవగ్రహ హెూమం సాంప్రదా యబద్ధంగా సౌభాగమానంగా శాస్త్ర వేత్తంగా ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేవి అనుగ్రహంతో సమస్త జనుల సుఖశాంతులను కోరుతూ ఈ హెూమాలను నిర్వహించడం జరిగిందని అదే విధంగారానున్న రోజులలో కూడా నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఉభయ దారులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మండల పరిధిలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని కన్నతీర్థంలో వెలిసిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరు గుతున్నాయి. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ అర్ధనారీశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు హరి హరనాథ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి గణపతి పూజ, నవగ్రహ పూజ, అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాలు



అర్బన్ సీఐ సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ ఇతర సంఘాల నాయకులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు అర్బన్ సిఐగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ కరుణాకర్‌ని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఘనంగా సన్మానించడం జరిగింది.సోమవారం నాడు జమ్మల మడుగు అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్తూ పేదలుదళితులుఅణగారినవర్గాలసమస్యల పరిష్కారలో తగురీతిలో స్పందించి బాధితులకు న్యాయం జరిపించడంలో తమవంతు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.సిఐ ని అభినందించిన వారిలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ వై. చిన్నయ్య, ఎంఎస్పీ జిల్లా నాయకులు సుబ్బగాళ్ళ నరసింహులు, బొంతల ఓబులేసు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవికుమార్, ప్రసాద్, రామాంజనేయులు, పుల్లయ్య శివరామ్, మహేంద్ర, ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం అందాలి



## జిల్లా జేసీ, జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ జి.గణేష్ కుమార్

**కడప, బ్యూరో, మేజర్ న్యూస్ :** పతి సోమవారం "స్పందన" కార్యక్రమంతో పాటు.. మండల స్థాయిలో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం" అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జేసీ, జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు..ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, డ్వామా, ఐసిడిఎస్ పీడిలు యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మీ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ, జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ... ఫిర్యాదుదారులవిజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు

**స్పందన ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..:** 1. మైదుకూరు మండలం తోకాయపల్లెకు చెందిన నాగులారపు సరస్వతి తనకు ప్రభుత్వ గృహాన్ని మంజూరు చేయాలని కోరుతూ.. జిల్లా స్పందనలో అర్జీ సమర్పించారు. 2. చాపాడు మండలం, మొరాయ పల్లె కు చెందిన టి. అనసూయ... తనను డిఆర్డీఏ ఏపీఎం స్వయం సహాయక సంఘంలో చేర్చుకొనివ్వడం లేదని.. చర్యలు తీసుకోవాలని... జిల్లా ఇంచార్జి కలెక్టర్ వారికి స్పందనలో అర్జీ సమర్పించారు. 3. వల్లూరు మండలం ఏ. ఒబాయపల్లె చెందిన బి.శ్రీనివాసులు.. బాగా పరిష్కారం కాకుండా భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయించుకున్న వారి రికార్డులను తొలగించి సమ న్యాయం చేయలని కోరుతూ... జిల్లా స్పందనలో అర్జీ సమర్పించుకున్నారు. 4. ఎర్రగుంట్ల మండలం.. కోడూరు గ్రామానికి చెందిన తన పొలాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలని కోరుతూ.. జిల్లా జేసి వారికి అర్జీ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్ పీడి కృష్ణయ్య, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, డిఎమ్‌హెచ్ఓడా.నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధశాఖలఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి ఎమ్మెస్ రాజు సైకిల్ యాత్రకు మద్దతు సంఘీభావం తెలిపిన కమలాపురం టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్..

కమలాపురం మేజర్ న్యూస్ : టిడిపి జాతి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న సైకిల్ యాత్ర కడప జిల్లాకు వచ్చిన సందర్భంగా ముద్దనూరులో కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్, కడప జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సంఘీభావం తెలిపారు, ఆయన ఇచ్చిన వివరాల మేరకు అనంతపురంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి సైకిల్ యాత్ర మొదలు పెట్టారన్నారు, కడప జిల్లాలోకి వచ్చిన సందర్భంగా ఆయనకు సంఘీభావంగా కలవడం జరిగిందని తెలిపారు, మంగళగిరి వరకు ఈ సైకిల్ యాత్ర సాగుతుందన్నారు, ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో ప్రారంభమైన సైకిల్ యాత్రలో పెద్ద ఎత్తున కడప జిల్లా నుంచి ఎస్సీ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు, ఈ సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు, చంద్రబాబు కోసం మేము సైతం అంటూ సైకిల్ యాత్రలో ముందుకు కదిలారు,ఈ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొని సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపారు..



# ఉపాధి హామీ పనులు వినియోగించుకోండి : ఎంపీడీవో సురేంద్రనాథ్



**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి మండలంలో 2022ు 2023 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో 3.15 లక్షల పనిదినాలకు గాను రు8.50 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని వచ్చే ఆర్థిక ఏడాది 2023-2024కి అధిగమించి కూలీల సంఖ్య పెంచి మండ లంలో వలసల నివారణకు కృషి చేయాలని ఎంపీ డీవో సురేంద్రనాథ్ సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పని కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలని దీంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరులో అలసత్వం వహించరాద న్నారు. ఉపాధి హామీ పనులలో నీటి నిలువ పను లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా రైతులకు ఉపయోగపడే చెరువులు, కుంటలు ఆయకట్టులో సప్లై చానల్స్ మరమ్మతులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. కూలీలకు పనులు చేసిన వెంటనే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సకాలంలో బిల్లులు చెల్లింపుకు ఉపాధి అధికారులు సహకరించాల న్నారు. ఈ సమీక్ష లో ఏపీవో అంజనప్ప, ఎంఈఓ త్యాగరాజు, ఇంజనీర్ రామన్న, పిఆర్ ఏఈ హరినాథ్, టెక్నికల్ అసిస్టెంట్ లు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ కంప్యూటర్ ఆపరేటర్లు ఆయేషా, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవహారాలు రాజుకి రాజకీయాల్లోకి లాగొద్దు, రాజకీయ విమర్శలే చేయాలి

## వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు కాకుండా రాజకీయ పరంగా మాత్రమే విమర్శలు చేయాలని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదివారం కడపలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను సహేతుకం కాదని తెలిపారు. ప్రవీణ్ రెడ్డి అసంధర్భోచితంగా మాట్లాడుతున్నారని, తమపై విమర్శలు నిందలు వేసిన కారణంగానే కడప జిల్లా ఎస్పి సిద్ధార్థ కౌశల్ ను కలిసి మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలంటూ వినతిపత్రం ఇచ్చామని, టిడిపి నాయకులు ప్రొద్దుటూరులో ఏనాడు అభివృద్ధిని కాంక్షించలేదని, ఎమ్మెల్యే రాచమల్లు గురించి, పార్టీ టికెట్ గురించి మాట్లాడే నైతిక అర్హత ప్రవీణ్ కు లేదని అన్నారు. రాజకీయంగా విమర్శిస్తే సమాధానం ఇస్తామని, కుటుంబాన్ని కుటుంబవ్యవహారాలను రాజకీయాలలోకి లాగటం సబబు కాదని హితువు పలికారు. శాంతియుత ప్రొద్దుటూరులో ప్రవీణ్ కక్షలు కార్పన్యాలు పెంచే విధంగా విమర్శలు చేస్తున్నారని, ముందు రాజకీయంగా ప్రవీణ్ మాట్లాడటంనేర్చుకోవాలని, పోలీసు అధికారులపై ప్రవీణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. ప్రవీణ్ కు ఎమ్మెల్యే టికెట్ రాదని వారి స్వంత పార్టీ వారే చెబుతున్నారని గుర్తించాలన్నారు. ఇకనైనా ప్రవీణ్ హుందాగాప్రవర్తించిరాజకీయ విమర్శలే చేయాలని వివరించారు.రాజుపాలెం మం డలం వైసీపీ నాయకులు రాజారామ్ రెడ్డి, వైసీపీ సీనియర్‌నాయకులు శౌరెడ్డి, రాయపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి రెండవ రోజు సోమవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని చూడడానికి మండల కేంద్రమైన దువ్వూరు తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన పుల్లారెడ్డిపేట, సంజీవరెడ్డి పల్లె, పెద్ద జోన్నవరం, రామ్ సాయి నగర్, గుడిపాడు తదితర గ్రామాలలో నుంచి ప్రజలు వచ్చి అమ్మవారినిదర్శించుకున్నారు.వచ్చినభక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య తెలిపారు.

# గొర్రెల కాపరులు ఆంత్రాక్స్ వ్యాధిపై జాగ్రత్తలు పాటించండి



**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి మండలం జుంజురపెంట పంచాయతీ గంజికుంటవారిపల్లిలో ఆంత్రాక్స్ వ్యాధి తో పలు గొర్రెలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయమై సోమవారం పశువైద్య ఉపసంచాలకులు సుమిత్ర, పశువైద్యాధికారిణి సుజన శ్రీ లు ఆ గ్రామాలలో ముమ్మరంగా పర్యటించారు. ఆంత్రాక్స్ వ్యాధి సోకి మృతి చెందిన గొర్రెల మందలలోని మిగతా గొర్రెలకు ప్రమాదం ఉందని గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా పశు వైద్య శాఖ అధికారుల సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంత్రాక్స్ వ్యాధితో గొర్రెలు మృతి చెందాయా లేదా అనే విషయం గొర్రెల రక్త నమూనాల నివేదిక రావాల్సి ఉందన్నారు. నివేదికలు వచ్చిన తర్వాత తగిన వ్యాక్సిన్లు ద్వారా ఈ వ్యాధి అదుపుకు కృషి చేస్తామన్నారు. గంజికుంట వారిపల్లె, రామాపురం గ్రామాలలోని గొర్రెల మందలను పరిశీలించి వాటికి తగు చికిత్సలు చేశారు. వారి వెంట డాక్టర్ ఇందూ, వైద్య సిబ్బంది మాధవి, బాబ్ జాన్, ప్రవీణ్ గొర్రెల కాపర్లు ఉన్నారు.



**కడప మేజర్ న్యూస్ :** కడపలో పూర్వం నుండి ఉన్న యాకూబ్ సార్ మసీదు కబరస్థానం గోడను తొలగించకుండా అడ్డుకునే విషయంపై కడప మున్సిపల్ కమిషనర్ గతో ప్రత్యేక సమావేశంలో కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ మాజీ మైనార్టీ అధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు ఆధ్వర్యంలో ముస్లిం మత గురువులు, మరియు మత పెద్దలు, ముస్లిం మైనార్టీ ముఖ్యమైన నేతలు , కలిసి కమిషనర్ తో చర్చించడం జరిగింది..సమావేశం జరిగిన అనంతరం వి ఎస్ అమీర్ బాబు మాట్లాడతూ కడప కమిషనర్ ఈ విషయంపై ఒకసారి కడప జిల్లా కలెక్టర్ తో సమావేశమై చర్చించిన తర్వాత మిమ్మల్ని అందరిని పిలిచి మళ్లీ ఒకసారి మాట్లాడుతాను అని చెప్పడం జరిగినది అంతవరకు యాకూబ్ సాబ్ ప్రహరీ గోడ కూల్చడం జరగదు అని చెప్పి కడప కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినది పలు ముఖ్యమైన విషయాలపై కమిషనర్ తో దాదాపు ఒక గంటసేపు అందరం కలిసి మాట్లాడడం జరిగినది అని విఎస్ అమీర్ బాబు చెప్పడం జరిగినది...

# ప్రాణాలైనా అర్పిస్తాం పాత పెన్షన్ సాధిస్తాం




**కడప సిటీ మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలవుతున్న సిపిఎస్ జిపిఎస్ పెన్షన్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు అలుపెరుగని సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.సోమవారం ఉదయం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రము అమలు చేయని సిపిఎస్ విధానాన్ని ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి మన రాష్ట్రంలో అమలు పరిచి ఉద్యోగ ఉపాధ్యాయుల వెన్నువిరిచారని, ఆ దుర్మార్గపూరితమైన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించుకోవడానికి నాటి నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తున్నా మన్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత హోదాలో తాను నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంగా అడుగడుగునా తాను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చి నేడు మాట తప్పి మడమ తిప్పి సిపిఎస్ కన్నా ఘోరమైన జిపిఎస్ అనే మరో పెను అభద్రతా పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం తో పాటు దేశంలోకెల్లా ఆదర్శవంతమైన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లుగా చెప్పడం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసగించడమేనని, మాకు ఆదర్శవంతమైన పెన్షన్ విధానం కాదు వృద్ధాప్యంలో అండగా ఉండే పాత పెన్షన్ విధానమే ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు.. లేని పక్షంలో ఈనెల 18వ తేదీన రాష్ట్ర నాయకత్వం విజయవాడలోని యుటిఎఫ్ కార్యాలయం నందు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటున్నదని అలాగే 19వ తేదీన కడప యుటిఎఫ్ భవన్ నందు జిల్లా ప్రధాన నాయకత్వం నిరవధిక నిరాహార దీక్షలకు సిద్ధమవుతున్నట్లుగా తెలిపారు." ప్రాణాలైనా అర్పిస్తాం పాత పెన్షన్ సాధిస్తాం" అనే నినాదంతో ఉద్యోగ ఉపాధ్యాయుల వృద్ధాప్య జీవిత భరోసా కోసం యుటిఎఫ్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని ఈ ఆమరణ నిరాహార దీక్షలను విజయవంతం చేయడానికి జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలబడి పాత పెన్షన్ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సివి రమణ ఏజాస్ అహ్మద్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు మజ్జారి చెన్నకేశవులు కిరణ్ బాబు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదు

## జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదని జాయింట్ కలెక్టర్‌ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "జగనన్నకు చెబుదాం -స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్‌ఖాన్,డిఆర్వోసత్యనారాయణలుప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. అర్జీలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలి. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్-ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించకపోతే ఆందోళనలు ఉధృతం...సీపీఐ



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట పట్టణ సమీపంలోని పెయింటర్స్ కాలనీ, బీరంగి గ్రామ సర్వే నెంబరు58/1,58/2లలోని కమ్యూనిటీ పర్పస్ ప్రభుత్వ భూమిని, కబ్జా చేసి నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించకపోతే ఆందోళనలు ఉధృతం చేయడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి, మండల నాయకులు జి.రఘునాథ్ లు పిలుపునిచ్చారు. పెయింటర్స్ కాలనీలోని భూకబ్జాల నిర్మాణాలను తొలగిస్తామని మండల రెవెన్యూ అధికారులు ఇచ్చిన హామీ మేరకు, వాటిని తొలగించకపోగా అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ,పెయింటర్స్ యూనియన్ మరియు బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూమిని కబ్జాల నుంచి కాపాడాలని,అక్రమ నిర్మాణాలను తొలగించాలని,అనర్హులకు ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్లను రద్దు చేయాలని,బీసీ భవన్ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని, భూకబ్జాలను అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని, భూకబ్జాలను ప్రోత్సహిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని చేసిన నినాదాలతో కార్యాలయం దద్దరిల్లింది. డిప్యూటీ తహసీల్దార్ మరియు ఏఎస్ఐ బొజ్జా నాయక్ లు ఇరువురు ఆందోళనకారులకు నచ్చచెప్పి ధర్నాను విరమించమని కోరగా, తహసీల్దార్ వచ్చేవరకు విరమించే ప్రసక్తే లేదని బైటాయించారు.ఎట్టకేలకు కార్యాలయం చేరుకున్న తహసీల్దార్ 18 వ తేదీ బుధవారం నాడు సదరు కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాన్ని అంతటినీ సర్వేయర్ల ద్వారా కొలిపించి, సరిహద్దుల రాళ్లు నాటించి,అక్రమ కట్టడాలను తొలగిస్తామని, అలాగే బీసీ భవన్ కు గతంలో కేటాయించినపదిసెంట్లు స్థలాన్ని కూడా కేటాయించి సరిహద్దురాళ్లు నాటిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు ఎం. అష్రఫ్అల్లి,ఎస్.శంషుద్దీన్, జవహర్ బాబు, గంగులప్ప,నారాయణస్వామి,మంజునాథ్ లు, పెయింటర్స్ యూనియన్ నాయకులు బి.వెంకటరెడ్డి,ఎన్.అంజి,జి.రమేష్,కే. ఆదినారా యణ, ఎస్.వల్లి సాబ్,ఎస్.షఫీ తది తరులు బీసీ సంఘం నాయకులు డి.వేమ నారా యణ,సి. పద్మనాభం, కాశిపల్లి. శ్రీరాములు, చౌడప్ప, వెంకట రమణ,మునియప్ప, కార్మికులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి





**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని నీలకంఠ రావు పేట లో కొలువైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి రెండవ రోజు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు ఉదయం అమ్మవారికి రుద్రాభిషేక పూజలు జపాలు నవగ్రహ పూజలు లలిత సహస్రనామ కుంకుమార్చనలు మహా మంగళహారతి ఇచ్చారు రాత్రికి శ్రీ వాసవి యక్షగాన పురాణం చేశారు. భవానీ దేవిగా దర్గా మాతాజీ రామాపురం దర్బారు సాయి నగరంలో నిర్వహిస్తున్న దర్గా మాతాజీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవరోజుభవానీదేవిగాదర్గా మాతాజీని భక్తులు దర్శించుకున్నారు ఉదయం శ్రీ చక్ర పూజ కలశ పూజ పూజ కుంకుమార్చన దుర్గా సప్తశతి పారాయణం రుద్రాభిషేకంబెంగళూరుకుచెందినవేదపండితులు సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నుండి కాక ఇతర ప్రాంతాల నుండి దర్గా మాతాజీ భక్తులు విశేషంగా హాజరై అమ్మవారి పూజలలో పాల్గొనడం విశేషం

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులకు ఇబ్బంది కలిగించే పోలీసు ఈ-చలానాలు రద్దు చేసి, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సలీం భాష, వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బి.కొత్తకోటలో ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని భారీగా పెనాల్టీలు పెంచే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఆటో మోటార్ వాహనాల పై ఉన్న పెండింగ్ లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పేరుతో సంవత్సరానికి 10 వేల రూపాయలు ఇస్తూ మరో వైపు ఇన్సూరెన్స్, ఎఫ్. సి. పోలీసు ఈ చలానాలు పేరుతో ట్యాక్స్ పేరుతో ఆటో డ్రైవర్ల నుంచి విపరీతంగా ధరలు పెంచి దోపిడీ చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గణేష్ కుమార్, భాస్కర్, జయరాం, రామన్న, శ్రీనివాసులు, వినోద్, నరసింహులు,పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయ టీం వెరిఫికేషన్



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని ఆక్కుల గారి పల్లి గ్రామంలో సంబోధిని ( జర్మనీ) టీం నవీన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రస్థాయిలో రైతులను వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి కడప జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ వసంత కుమారి రావడం జరిగింది. అక్కడ చేస్తున్న వెరిఫికేషన్ ని తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, న్ ఫ్ ఏ నరసింహారెడ్డి, ల్ 2 నీలావతి, ఐ సి ఆర్ పి జగన్,శోభ రాణి వి వో ఏ సరస్వతి మహిళా రైతులు రైతులు పాల్గొన్నారు.

# వాసవి మాత దేవికి ప్రత్యేక పూజలు..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండవ రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. వల్లూరు మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో (అమ్మవారి శాల) సోమవారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వాసవి మాత రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు..

# లలిత పరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

**కమలాపురం మేజర్‌న్యూస్ :** స్థానిక అయ్యప్ప స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన శ్రీ లలిత పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు, జయ వారాహి సేవ ఫౌండేషన్ చైర్మన్ కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఈ ఆలయంలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవ రాత్రుల పూజలు జరుగుతున్నాయి, అందులో భాగంగా కడప వివేకానంద నగర్ లోని శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మైథిలి భూపతి సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలను అందించారు, వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజ అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు..



# ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం పెద్దపీట..

## అపర శ్రీకృష్ణదేవరాయలుగా పేరొందుతున్న సీఎం జగన్..



**చిన్నమండెం మేజర్ న్యూస్ :** రూ 1.50 కోట్ల నిధులుతో మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునః నిర్మాణానికై బాలాలయ ప్రతిష్ట మరియు భూమి పూజలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ లు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ బాష, జిల్లా కలెక్టర్ గిరీష, కార్మిక, కర్మాగార ముల,బాయిలర్ల ,ఇన్స్యూరెన్స్ వైద్య సేవల ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్ లాల్, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి,ఎంపిపి సుధామణిఆలయాల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందనిఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ లు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ బాష, జిల్లా కలెక్టర్ గిరీష, కార్మిక, కర్మాగారముల, బాయిలర్ల , ఇన్స్యూరెన్స్ వైద్య సేవల ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్ లాల్, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి,ఎంపిపి సుధామణి లు పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామం జల్లా వాండ్లపల్లె సమీపం లోని మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికై బాలాలయ ప్రతిష్ట మరియు భూమి పూజలో ఎంపీ మిథున్ రెడ్డి, రాయచోటి, మదనపల్లె ఎంఎల్ఏ లు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ బాష, జిల్లా కలెక్టర్ గిరీష, కార్మిక, కర్మాగార ముల, బాయిలర్ల ,ఇన్స్యూరెన్స్ వైద్య సేవల ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్ లాల్, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి,ఎంపిపి సుధామణి లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన వీరికి డిప్యూటీ తహసీల్దార్ తిమ్మారెడ్డి, ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి,సర్పంచ్ అమృతమ్మ, ఎంపిటిసి తులసమ్మ , స్థానిక ప్రజల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికి వారిచేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలువలుతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూలి మాండవ్య నదీ తీరాన వెలసిన మండెం రాయుడిగా ప్రసిద్ధికెక్కి తాళ్ళపాక అన్నమాచార్యులుచే ఆరాధించబడిన మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం చోళుల కాలంలో నిర్మింపబడి గొప్ప చరిత్ర కలిగిన ఆలయ పునః నిర్మాణం చేపట్టడం హర్షదాయక మన్నారు.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూలి అత్యంత విలువైన శిలాసం పదలుతో, మూడె కరాల విస్తీర్ణంలో ఈ ఆలయం వెలిసింద న్నారు.కాలానుగుణంగా మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణం దెబ్బతింటూ వచ్చిందని ,సీఎం జగన్ సహకారంతో ఆలయ పునః నిర్మాణానికి రూ 1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. మదనపల్లె ఎంఎల్ఏ నవాజ్ బాష మాట్లాడుతూ జగన్ పాలనలో ఆలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.జిల్లా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ఇంతటి మహిమాన్వితమైన ఆలయం రానున్న రోజుల్లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు.కార్మిక ,కర్మాగారముల ప్రభుత్వ కార్యదర్శి హరిజవహర్ లాల్ మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధరెడ్డి మాట్లాడుతూలి కొన్ని దశాబ్దాలుగా పాడుబడిన ఈ ఆలయ పునః నిర్మాణానికి ఎంపీ మిథున్,ఎంఎల్ఏ శ్రీకాంత్ ల సహకరంతో రూ 1.50 కోట్ల నిధులు మంజూరు అయి, నేడు భూమిపూజ జరగడం ఆనందదాయక మన్నారు.ఎంపిపి సుధామాధురి మాట్లాడుతూలి జగన్ పాలనలో ఆలయాల నిర్మాణాలకు మహర్దశ కలిగిందని, అపర శ్రీ కృష్ణ దేవరాయలుగా సీఎం జగన్ పేరొందుతున్నారన్నారు.జిల్లా దేవాదాయ శాఖాధికారి విశ్వనాద్,ఈఓ కొండారెడ్డి, నియోజకవర్గ వ్యాప్తంగా సర్పంచులు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడి

## అధిక ధరపై విక్రయించినందుకు కేసు నమోదు



**రాజుపాళెంమేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజుపాళెం లోని ఎరువులు పురుగుమందుల దుకాణాలపై కడప ప్రాంతీయ విజిలెన్స్ ఎన్ఫో ఫోర్స్ మెంట్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు ఎరువుల దుకాణదారులు నియమ నిబంధనల అనుగుణంగా ఎరువులను రైతులకు విక్రయించాలన్నారు ఏదైనా దుకాణదారులు నియమ నిబంధనలు ఉల్లంఘించితే చర్యలు తీసుకుంటామన్నారు శ్రీ కృషి ఆగ్రో సీడ్స్ పురుగుమందుల దుకాణంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు అందులో డి ఏ పి ఎరువును ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్ముతుండగా రూ 17 550 విలువైన డిఎపి ఎరువులను స్వాధీనం చేసుకోమని మండల వ్యవసాయ అధికారికి అప్పగించారు డీలర్ పై 6(ఎ) కింద కేసు నమోదు చేయమని సూచించారు అలాగే శ్రీ మన్యం ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణంలో రూ 3,57,210 విలువైన ఎరువులను అమ్మకాల నిలుపుదలకు నోటీసులను దుకాణ యజమానికి అందించారు ఈ ఎరువులకు సంబంధించి రికార్డులను సక్రమంగా నమోదు చేయనందువలన ఈ చర్య తీసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు ఈ తనిఖీలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ టీ రెడ్డప్ప విజిలెన్స్ వ్యవసాయ అధికారి ఇ బాల గంగాధర రెడ్డి ఏ ఈఈ అశోక్ కుమార్ మండల వ్యవసాయ అధికారి ఎస్ శివరామకృష్ణారెడ్డి విజిలెన్స్ పోలీసులు ఎస్. జనార్ధన్ రావు పి. సుదర్శన్ రెడ్డి కే నాగేశ్వరరావు లుపాల్గొన్నారు



# అవినీతి రహిత,సంక్షేమ పాలన జనసేనతోనే సాధ్యం

## – జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమాన్ని మదనపల్లి మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అధ్యక్షతన సిటిఎం పంచాయతీ గంగాపురం మరియు రైల్వే గేటు ఎస్సీ కాలనీ నందు సోమవారం ప్రతీ ఇంటికి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జనసేన కరపత్రాలను అందజేసి,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ అవినీతి రహిత,సంక్షేమ పాలన జనసేన పార్టీతోనే సాధ్య మన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర అభి వృద్ధి సాధించాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నారు. నీతి, నిజాయితీ, విలువలకు పవన్ కళ్యాణ్ నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ప్రస్తుతం వైకాపా అవలంబిస్తున్న విధానాలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.వచ్చే శాసన సభ ఎన్నికల్లో జనసేన – టిడిపి కూటమిని బలపరచాలని ప్రజ లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజక వర్గ జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,జనసేన నాయకులుఆకులశంకర, శ్రీనివాసులు, పాల్గుణ, రామిశెట్టినాగరాజు, నాగార్జున, వెంక టేష్, సిటిఎం జనసేన నాయకులు గంగాధర్,చిన్న రెడ్డి, రవీ oద్ర, బబ్లు, శీను,శ్రీధర్, సుధాకర్,శీనవీరమహిళలురూప,లక్ష్మి పాల్గొన్నారు.

# పీలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం... ఎంపీ మిథున్ రెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు ఎంతైనా ఇస్తారని రాజమండ్రి రాజంపేట సెగ్మెంట్ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డితెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల ఇండ్లు మంజూరు కాగా 21000 వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్నాయని పీలేరు నియోజ కవర్గంలో 1,56 వేల ఇండ్ల నిర్మాణంలో ఉండగా పీలేరు మండలం లో 30 వేల ఇంటి పట్టాలు ఇచ్చామని పీలేరు పట్టణంలో 12వేల ఇండ్లు ఇచ్చామని ఏపీఐఐసి కు చెందిన భూములలో మరొక 65 ఎకరాలు తీసుకొని ఈనెల ఆఖరిలోగా పట్టాల మంజూరు చేయడానికి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కూడా ఆమోదం తెలిపారని , పీలేరు నియోజకవర్గంలో త్రాగునీటి సరఫరాకు ఇంటింటికి పైప్ లైన్లు వేసి కడప జిల్లా నుండి సప్లై ఛానల్ ద్వారా నీటిని సరఫరా చేస్తామని పీలేరు పంచాయతీ పరిధిలో50 ఓఆర్ఓ ప్లాంట్లను నిర్మించామని మదనపల్లి పీలేరు మీదుగా తిరుపతికి నాలుగు లైన్ల రహదారి 1852 కోట్ల రూపాయలతో నిర్మాణాలు జరుగుతూ ఉన్నాయని రెండు నెలల లోపల నిర్మాణాలు పూర్తవుతాయని సుమారు 50 కోట్ల రూపాయలతో వాల్మీకిపురం పీలేరులో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రులను డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేత ప్రారంభిస్తామని వచ్చే ఎన్నికల లోపల పేద బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమానికి మరిన్ని కోట్లు రూపాయలు ఖర్చు పెడతామని మిథున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో రంగనాథ స్వామి, పీలేరు తాసిల్దార్ ధనుంజయులు, ఉప తాసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు జివి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు సర్పంచ్ షేక్ జినత్ షఫీ, జడ్పీటీసీ ఏటి రత్నశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు ఎన్.వి చలపతి, ఎపియం లక్ష్మణ్ రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, హౌసింగ్ డైరెక్టర్ కార్లపాక భాస్కర్ నాయుడు, వైయస్సార్ పార్టీ యూత్ నాయకులు జావిద్, వార్డ్ మెంబర్ హబీబ్, మేళ్లచెరువు కిరణ్ కుమార్ నాయుడు, పీలేరు సిఐ మోహన్ రెడ్డి, ఎస్సై నరసింహుడు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం రాలేదని యువకుడు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్మేజర్న్యూస్ :** ఉద్యోగం రాలేదని ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడే సంఘటన పెద్దమండెంలో సోమవారం వెలుగు చూసింది. ఎందుకు సంబంధించి పెద్దమండెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డిగ్రీ వరకు చదువుకున్న ఉద్యోగం రాకపోవడంతో పెద్దమండెంకు చెందిన జావీద్ (24) డిగ్రీ పూర్తి చేసి ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఉద్యోగం కోసం పలు ప్రభుత్వ విభాగాలలో ప్రయత్నించిన తనకు ఉద్యోగం రాకపోవడంతో తీవ్ర మనస్తపంచెందాడు. ఇంట్లో పురుగు మందు తాగడంతో జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఘటనపై పెద్ద మన్యం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# హాఫ్ మారథాన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ 25




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : హాఫ్మారతాన్ (ఐరన్ మాన్ రన్ ఫర్ యూనిటీ ) రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చివరి తేదీని ఈనెల 25వ తేదీ వరకు పొడగించామని అడిషనల్ కమీషనర్ ముంబై రామనాథరెడ్డి ఐఆర్ఎస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవమును పురస్కరించుకొని (భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) ఈనెల 29 ఆదివారం ఉదయం 6 గంటలకు ఐరన్ మ్యాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ప్రొద్దటూరు హాఫ్మారతాన్ (ఐరన్ మాన్ రన్ ఫర్ యూనిటీ ) ఐరన్ మాన్ ఐక్యతా దినోత్సవ పరుగు పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో ఎవరైనా పాల్గొన వచ్చునని వివరించారు. ఈ పోటీలలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ అయన పిలుపునిచ్చారు. **నిర్వహించు పోటీల వివరములు:**పరుగు పోటీలను మూడు విభాగాలుగా నిర్వహించడం జరుగు తుందని, ప్రతి ఒక్క విభాగంలో తొలి మూడు స్థానాలు సాధించిన విజేతలకు నగదు పురస్కారాలు కలవని పేర్కొన్నారు. స్థానికేతులందరికి ఉచిత వసతి మరియు భోజనం సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని, పోటీల తర్వాత పాల్గొన్న వారందరికీ అల్పాహారము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనేందుకు తమ పేర్లను నమోదు చేసుకునఅందరికి టీ షర్ట్ లు అందజేయబడతాయని, పరుగుపందెంలో పాల్గొని పరుగును పూర్తి చేసినఅందరికి పతకాలు బహుకరించబడతాయని వివరించారు. ఈ పోటీలలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కార్యక్రమ కార్యదర్శి వద్ది మురళీ తదితరులు పాల్గొన్నారు.



## నిమ్మనపల్లిలో ఘనంగా అయ్యప్ప భక్తుల అంబలం పూజ

**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :**అయ్యప్ప స్వాముల అంబలం పూజ నిమ్మనపల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగింది. శంకరయ్య స్వామి ఆధ్వర్యంలో 500 మంది అయ్యప్ప మాల భక్తులు మాలలు ధరించి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిగుండంలో అయ్యప్ప స్వామి భక్తులు నడిచి వెళ్లడం ప్రజల్లో ఎంతో ఆనందం నెలకొంది కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి ఆలయం నందు నిర్వహించిన అమలంపూజకార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు పూజా పురస్కారాలు అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గురుస్వామి రవి సింగ్ స్వామి మీడియాతో మాట్లాడుతూ నిమ్మనపల్లి పలు గ్రామాల నందు వందల సంఖ్యలో అయ్యప్ప మాలలు ధరించి 41 రోజు నిత్యం అయ్యప్ప స్వామి ధ్యానాన్ని ధరిస్తూ ఉంటామని నిమ్మనపల్లి ఆలయ ధర్మకర్త అయిన మంగళంపేట శంకరయ్య ఆధ్వర్యంలో ప్రతి ఏటా అయ్యప్ప స్వాముల కు మాలలు వస్త్రాలు పూజా కార్యక్రమంచెందినవస్తువులు అన్నదాన కార్యక్రమం లాంటివి తన సొంత ఖర్చులతో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఆలయం నందు సీతారాముల ఆంజనేయస్వామి అయ్యప్ప స్వామి లకు పూజా పురస్కారాలు అభిషేకం అమలం పూజ అగ్నిగుండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తాదులు ఈశ్వరయ్య రామకృష్ణ రవి సింగ్ మహేంద్ర భాను చక్రి వరప్రసాద్ సాయి శివకుమార్ జ్ఞాన ప్రసాద్ నరసింహారాజ్ పెద్దపల్లి కిరణ్ శ్రీను వరప్రసాద్ ఆటో రాజు రాజన్న రమేష్ అభిషే సాయి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కార్యాలయంలో హరిజనలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమాలు చేస్తాం

రైల్వే కోడూరు మేజర్ న్యూస్: జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఆధ్వర్యంలో పెనగలూరు మండలం సిద్దవరం గ్రామపంచాయతీ తిరుమల రాజుపేట హరిజనవాడ నివాసులకు సర్వేనెంబర్ 407లో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ,సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. కలెక్టరేట్ ఎదుట నినాదాలతో భారీ సంఖ్యలో హోరెత్తించారు . జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటి చేపడుతున్న తరుణంలో హరిజన వాసులకుఎందుకుఇవ్వలేదుఅని,నియోజకవర్గంలో తర్జన భర్జనలు పడుతున్నారు. నవంబర్ 19 తేదీ లోపల ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ హామీలతో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెనుతిరిగారు.




## సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదు

**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్ :** ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సచివాలయ సిబ్బందిపై సోమవారం ఒకటో వార్డు ప్రజలు ఉన్నతాధికారులకు ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాల కోసం అగచాట్లు పడుతున్నామన్నారు. విధులకు ఆలస్యంగా హాజరవుతూ, ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సచివాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలంటూ ప్రజలుకోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకరినొకరు కొట్టుకున్న భార్యాభర్తలు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఇళ్లల్లో పాచి పనులకు వెళ్ల వద్దని అడ్డు చెప్పడంతో భర్తపై భార్య తిరగబడింది. దీంతో అతను భార్యను మందలించడంతో ఆగ్రహించిన ఆమెభర్తపైతిరగబడిగొడవకుదిగింది.ఇద్దరూ ఆవేశానికిలోనై ఒకరిపై మరొకరు పరస్పర దాడులు చేసుకుని గాయపడి మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో చేరారు. ఘటనకు సంబంధించి నిమ్మనపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లికి చెందిన బావజాన్ భార్య ఆబీదా మదనపల్లెలోని ఓ ఇంటికి పాచి పనులు చేయడానికి వెళ్లేది. పనికి వెళ్ల వద్దని భర్త చెప్పడంతో వారి మధ్య గొడవ జరిగింది. గొడవ తార స్థాయికి చేరిఇద్దరు కర్రలతో పరస్పరదాడులు చేసుకుని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ బాధితులను108 సిబ్బందిచికిత్సలనిమిత్తంహుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటున్నారుపోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కసునూరు దర్గా లోప్రత్యేక ప్రార్థనలు

### యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు.



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** నారా చంద్రబాబు నాయుదుని అక్రమంగా అరెస్ట్ చేసి నేటికీ 38 రోజులైతున్న కూడా ఈ సైకో ముఖ్య మంత్రి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ నిజాయితీ మారుపేరు అయినటు వంటి మా నాయకుడిని అనవసరంగా జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా రేపు జరగవు విచారణలో కేసును కొట్టేవేసి మా నాయకుడి నిజాయితీని సుప్రీంకోర్టులో నిరూపించుకొని కడిగిన ముత్యంల బయటకు రావాలని కోరుకుంటూ ఈరోజు నెల్లూరులోని కసుమూరు మస్తాన్వలి దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి తాలుమాపురం ఎస్సీ నాయకుడు మధు పాల్గొన్నారు.

## కూలీలుగా మారుతున్న రైతన్నలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** చంద్రబాబునాయుడు పై స్కిల్ స్కామ్ అంటూ అక్రమకేసు పెట్టి అరెస్ట్ చేయించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి, తను హామీ యిచ్చిన నవరత్నాల ప్రకారం రైతులకు వడ్డీ లేని ఋణాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, తొమ్మిది గంటల విద్యుత్ పూర్తిస్థాయిలో రైతు భరోసా అందించాలని లేని పక్షంలో దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతన్న నేడు రైతు కూలీగా మిగిలిపోవడమే కాకుండా ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరుకోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ప మండల కొత్తపల్లె పంచాయితీ పరిధిలోని పొలాల్లో చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా బయటకు రావాలని పట్టణ నందమూరి యువసేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసనదీక్షలలో భాగంగా నేడు కూలీలుగా మారుతున్న రైతన్నలు! 37 వ రోజు బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో నిరసన చేపట్టిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవా సమితి కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కూర్మ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీకృష్ణుడు



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** స్థానిక కృష్ణాలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్ర మహొత్సవాలలో భాగంగా సోమవారం కూర్మా అవతారంలో శ్రీకృష్ణుడు ప్రజలకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణాలయం కమిటీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో తక్కువ వడ్డీకే బంగారు పై రుణాలు

**అన్నమయ్య బ్యూరో. మేజర్న్యూస్ :** వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో తక్కువ వడ్డీకే బంగారు పై రుణాలు లభిస్తున్నాయని ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ లు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ బాష, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి లు అన్నారు.సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని చిన్నమండెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో బంగారు రుణాల మంజూరు లో పరపతి సంఘ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డితో కలసి ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి లు పాల్గొన్నారు.అవసరం, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు అధికారులు స్థానిక నాయకులు,రైతులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



## కొత్తపల్లె పంచాయతీ నుండి అత్యదిక మెజార్టీ తీసుకొస్తా

### సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : రాబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి కొత్తపల్లె పంచాయతీ నుండి అత్యదిక మెజార్టీ తీసుకొస్తానని పంచాయతీ సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లె పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి తనకు ఎలాంటి విభేదాలు లేవని, కేవలం ఓ అధికారి చేసిన తప్పిదాల వల్లే ఎమ్మెల్యే కి తనకు చిన్న చిన్న మనస్పర్ధలు వచ్చాయని స్పష్టం చేసారు. ఎమ్మెల్యే తో కలిసి పని చేస్తానని, ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే తాను కాలేజీ కాలం నుంచి సయోధ్యతో ఉన్నామని, ఎమ్మెల్యే తో కలిసి పని చేస్తానని, ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేస్తానని వివరించారు. ఎమ్మెల్యేతో కలిసి కొత్తపల్లె పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు తనను బాదించాయని పేర్కొన్నారు. జేసిఎస్ జిల్లా కన్వీనర్ కల్లూరు నాగేంద్ర, కానపల్లె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆటో బోల్తా పడి డ్రైవర్ కు తీవ్ర గాయాలు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** పూల లోడుతో వెళుతున్న ఆటోకు కుక్క అడ్డు రావడంతో బోల్తా పడి డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మదనపల్లె మండలంలో సోమవారం జరిగింది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు... మండలంలోని చీకిలబైలుకు చెందిన సి.వెంకటేష్ (25) గ్రామానికి చెందిన పలువురి రైతుల పూలను మదనపల్లెకు తీసుకుని ఆటోలో బయల్దేరారు. మార్గమధ్యలో బార్లపల్లి గోకులం వద్ద కుక్క అడ్డురావడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ను స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాధితునికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.